అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

శనివారం 29 ఏప్రిల్ 2023



అర్హులైనవారికి ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలలో అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలను వెంటనే పంపిణీ చేయాలని టీడీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ మండవ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఆర్డిఓ కార్యాలయంలో డీఏఓ ప్రకాష్‌కు వినతిపత్రం సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. కెసిఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు ఇళ్ల స్థలాలను వెంటనే పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్‌యూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోష పతి, బీసీ సెల్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ పార్లమెంట్ కార్యదర్శి కస్తాల కనక రత్నం తదితరులు పాల్గొన్నారు.

విగ్రహం తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-నాగారం

మండల పరిధిలోని పస్తల గ్రామంలో శుక్రవారం కొందరు వ్యక్తులు వైఎస్ఆర్ విగ్రహాన్ని తొలగించారని వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య యాదవ్ ఏఎస్ఐ వెంకటరాములుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా సుభిక్షమైన పరిపాలన అందించిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలోమండలం పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బుచ్చిబాబు, ఫణిగిరి మాజీ ఎంపీటీసీ నాతి విరమల్లు, వెంకటబిక్షం, ఫణిగిరి, మామిడిపల్లి అధ్యక్షులు, రాంరెడ్డి, అంబటి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు దాసరి లింగస్వామి యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వెంకటరెడ్డి,వల్లాల రామన్న తదితరులు పాల్గొన్నారు.

ఓటమి నుండి స్ఫూర్తి పొందడమే అసలైన గెలుపు

- యువత నిరంతరం ఆశావాహులై ఉండాలి
- కానిస్టేబుల్ పరీక్షలకు వెళుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

ఓటమి నుండి స్ఫూర్తి పొందడమే అసలైన గెలుపు అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక రవి మహల్ ఫంక్షన్ హాల్లో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జరిగిన కానిస్టేబుల్ రాత పరీక్ష కు హాజరు కానున్న అభ్యర్థుల ప్రేరణ (మోటివేషన్) కార్యక్రమ %శీ% లో ఆయన మాట్లాడారు. యువత నిరంతరం ఆశావాహులై ఉండాలని పేర్కొన్నారు. ఆలోచనలలో పేదరికాన్ని దరి చేరనేయవద్దన్నారు. ఆలోచనలు గొప్పగా ఉంటేనే జీవితంలో ఎత్తుకు ఎదగవచ్చని అన్నారు. పనిచేసే అవలక్షణమే యువత కు గొప్ప కావాలని తెలిపారు. ఏ పని చేయకుండా ఉంటే తన జీవితం లోకి దారిద్ర్యంను ఆహ్వానించినట్లే అని అన్నారు. దురదృష్టవశాత్తు చదువు అంటే ఉద్యోగం మాత్రమే అనే భావన సమాజాన్ని పట్టి పీడిస్తుందని , ఆ భావనను యువత విడనాడాలన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో సాధించాలనే తపన తో పాటు,యువత క్రీడా స్ఫూర్తి ని అలవర్చుకోని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ప్రస్తుత సమాజం లో పెద్ద పెద్ద బిజినెస్ మెన్‌లు, పారిశ్రామిక వేత్తలు కూడా ఒకప్పుడు కూలీలే అని మంత్రి గుర్తు చేశారు. ఒకప్పుడు తెలంగాణ వలసల తెలంగాణ అనే పేరు పొందిన మన రాష్టానికి దేశ వ్యాప్తంగా 30 లక్షల మంది ఇతర రాష్ట్రాల ప్రజలు ఉపాధి కోసం వస్తున్నారని తెలిపారు. యువత ఉపాధికి కొలమానం పరిశ్రమల ఏర్పాటే అని మంత్రి అన్నారు. ఆదివారం జరుగ బోయే కానిస్టేబుల్ పరీక్షలో సూర్యాపేట నుండి హాజరయ్యే 193 మంది యువతీ , యువకులు మెరిట్ సాధించి ఉద్యోగం సాధించే వారికి ముందస్తు అభినందనలు తెలిపిన మంత్రి రాని వారు కూడా జీవితం లో ఇంతకన్నా మెరుగైన పద్ధతి లో ఉండటానికి లభించిన అవకాశం భావించాలని కోరారు.ఈ సందర్భంగా కానిస్టేబుల్ పరీక్షలకు వెళుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఏడాది కాలంగా విద్యార్థినీ , విద్యార్థుల కు శిక్షణ ఇచ్చిన అధ్యాపకులను పోలీసులను సత్కరించారు.అనంతరం కానిస్టేబుల్ అభ్యర్థులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ రాజేంద్ర ప్రసాద్, అడిషనల్ కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ రాములు, పోలీసు అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

మోడల్ ఎంసెట్ పరీక్షను సద్వినియోగం చేసుకోవాలి

- మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

మోడల్ ఎంసెట్ పరీక్షలు విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సూచించారు. ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కేఎల్ఎన్ జూనియర్ కళాశాలలో మోడల్ ఎంసెట్ పరీక్ష నిర్వహించారు. ఎంసెట్ ప్రశ్నాపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి ప్రతిభా పరీక్షలను బాగా రాయాలని కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఎంసెట్ పరీక్షలో మంచి ఫలితాలు వస్తే మంచి కళాశాలలో ఇంజనీరింగ్ కాలేజీలో సీటు వస్తుందన్నారు. పాలక ప్రభుత్వాన్ని విద్యార్థుల తరుపున డిమాండ్ చేస్తూ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులు ఎంతగానో డబ్బులు ఖర్చు చేసి చదువుకుంటుంటే ప్రశ్న పత్రాలు లికేజి సమస్య అందరిని వేంటాడుతుందని, ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి పోటి పరిక్షలు, ఇతర పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు ఎస్ఎఫ్ఐ విద్యార్థులు పోరాడుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజి మున్సిపల్ వైస్ చైర్మెన్ డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వేంకటేశ్వర్లు, జూనియర్ కళాశాల నరేందర్‌రెడ్డి, కిరణ్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మూడవత్ రవినాయక్, ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, డివిజన్ కార్యదర్శి కోర్ర సైదా నాయక్, మిర్యాలగూడ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వదూద్, మూడవత్ జగన్ నాయక్, సమ్మద్, ఆకాష్, ఉపేందర్, రవి, సాయి, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

మనువాదాన్ని ప్రతిఘటిద్దాం- రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

- బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్య



నవతెలంగాణ - భువనగిరి

మనువాదాన్ని ప్రతిఘటిద్దామని, రాజ్యాంగాన్ని రక్షించుకుందామని బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్య అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో పెన్షనర్స్ భవనంలో సామాజిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పూలే అంబేద్కర్ జన జాతర జిల్లా కన్వీనర్ బోలగాని జయరాములు అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రజా కార్పొరేట్ ప్రయివేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా అందరం కలిసికట్టుగా పాల్గొని ఉద్యమించాలన్నారు. నేటికీ కొనసాగుతున్న కుల వివక్ష అంటరానితనం పోవాలని అందరూ ఆత్మగౌరవంతో జీవించే, ఆర్థిక, రాజకీయ సమానత్వం సాధించాలని అన్నారు. బీఎస్పీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి బట్టు రామచంద్రయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో బిజెపి ప్రభుత్వం మన రాజ్యాంగాన్ని రద్దు చేసి మూడు వేల ఏళ్ల కింద నాటి మనువాదాన్ని భారత రాజ్యాంగంలో ప్రవేశపెట్టాలని చూస్తుందని విమర్శించారు. మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేస్తున్న బీజేపీప్రభుత్వానికి అన్ని సామాజిక ప్రజా సంఘాలు కలిసికట్టుగా ఉద్యమించాలన్నారు .కేవీపీఎస్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కొండమడుగు నరసింహ మాట్లాడుతూ నాటి సామాజిక విప్లవకారులైన మహాత్మ జ్యోతిరావు పూలే,డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మహనీయుల స్ఫూర్తితో భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం మనువాదానికి వ్యతిరేకంగా ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సురుపంగ శివలింగం, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య, లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా ఇన్‌చార్జ్ భాస్కర్ నాయక్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రావుల రాజు, కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్, గొర్రెల మేకల పెంపక దారుల సంఘం జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అన్నం పట్ల కృష్ణ, సందెల రాజేష్, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు, ఆవాజ్ జిల్లా సహాయ కార్యదర్శి లతీఫ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గొట్టిపాముల బాబురావు,జీఎంపిఎస్ జిల్లా నాయకులు,ఎల్లంల సత్యనారాయణ, బాలయ్య, జిల్లా నాయకులు కోట కిష్టయ్య, జిల్లా నాయకులు కొండ.అశోక్,రంగ కొండల్,ఎరుకల భిక్షపతి పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన కలిపించండి

- జిల్లా కలెక్టర్ ఎస్ .వెంకట్రావు



నవతెలంగాణ -సూర్యాపేటకలెక్టరేట్

ఓటు హక్కు పై ప్రజలను చైతన్యపరిచి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు తెలిపారు. ఓటరు జాబితాలో చేపట్టే మార్పులు చేర్పులు నిరంతరంగా చేపట్టే ప్రక్రియ అని కలెక్టర్ స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నందు రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు జిల్లా అదనపు కలెక్టర్ ఎస్ మోహన్ రావు తో కలిసి మాట్లాడుతూ ఓటరు జాబితా మార్పుల ప్రక్రియలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సహకరించాలని సూచించారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి ఎఆర్వోలు రాజకీయ పార్టీల నుండి వచ్చే ఫిర్యాదులపై ప్రతివారం పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో బూతుల ఏజెంట్లను నియమించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఓటరు జాబితాలో చనిపోయిన వారిని తొలగించుట కొరకు బిఎల్వోలు విచారించిన అనంతరం తొలగించాలని, ఇతర ప్రాంతాలకు వెళ్లిన ఓటర్లు ఫార్మ్ 8 ద్వారా నమోదు చేసుకోవాలని, బిఎల్వోలు ఓటర్లకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ మొదలవుతుందని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రతి మీటింగ్ ఆహ్వానించాలని అధికారులకు ఆదేశించారు. అర్బన్ ప్రాంతంలో 1500 ఓటర్లు, రూరల్ ప్రాంతంలో 1200 ఓటర్లు కంటే ఎక్కువ ఉన్న పోలింగ్ బూతులను గుర్తించి ఎన్నికల కమిషన్ నియమావళి ప్రకారం అదనపు పోలింగ్ బూతుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఓటరు జాబితాను అధికారులతో పాటు రాజకీయ పార్టీల ప్రతినిధులు పరిశీలించి ఏమైనా మార్పులు ఉన్నట్లయితే తెలియజేయాలన్నారు.ఈవీఎంలను పరిశీలించినప్పుడు గుర్తింపు ఉన్న అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని, అందరూ తప్పక హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు రాజేంద్రకుమార్ ,వెంకారెడ్డి, కిషోర్ కుమార్ ఎన్నికల విభాగధికారి పద్మారావు, బీఆర్ఎస్ నుండి సవరాల సత్యనారాయణ, నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుండి చకిలం రాజేశ్వరరావు, బీజేపీ నుండి అబీద్, సీపీఐ(ఎం) నుండి కోట గోపి, సీపీఐ నుండి దంతాల రాంబాబు ,తదితర పార్టీల నుండి ప్రజా ప్రతినిధులు,సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పూలే, అంబేద్కర్ జాతర

- ఆకట్టుకున్న సబ్బండ కులాల ప్రదర్శనలు
- బహుజనుల జీవితాల్లో అఖండ జ్యోతులు వెలిగించిన మహనీయులు పూలే, అంబేద్కర్ అని కొనియాడిన వక్తలు



నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్

దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ జీవితాల్లో అఖండ జ్యోతులు నింపిన మహనీయులు పూలే, అంబేద్కర్ అని మాజీ ఐఏఎస్, అంబేద్కర్ వాది జేబీ.రాజు కొరియాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తొమ్మిదేండ్లుగా బడుగు బలహీన వర్గాలను రాజ్యాంగ ఫలాలకు దూరం చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎస్‌బీఆర్ గార్డెన్‌లో పూలే, అంబేద్కర్ జన జాతర కార్యక్రమాన్ని కేవీపీఎస్, సామాజిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ఏనాడు అనని విధంగా ఏడుసార్లు జై భీం అన్నాడు. జైభీంతో సర్దిపుచ్చుకుంటే సరిపోదన్నారు. భారత రాజ్యాంగాన్ని అమలు చేయాలన్నారు. పూలే,అంబేద్కర్ చరిత్ర తెలుసుకోలేక పోతే మనం భారతీయులమే కాదని, ఇది వ్యక్తుల చరిత్ర కాదు దేశ ఉద్యమ చరిత్ర అన్నారు. సామాజిక విప్లవకారుడు పూలే అని అందుకే అంబేద్కర్, పూలేను గురువు భావించాడన్నారు. భారతదేశం గర్వపడే మహనీయుడు ఎవరైనా ఉన్నారంటే అతను అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ దేశంలో సర్వజనులకు హక్కులను ప్రసాదించాడు. అందుకే అంబేద్కర్ సార్వజనీనుడు అన్నారు.హక్కులు ఇవ్వని మను ధర్మ శాస్త్రాన్ని అమలు చేసే కుట్రలు జరుగుతున్నాయన్నారు. రాజకీయ సమానత్వం కావాలంటే అందరికి ఒకే ఓటు హక్కు కావాలని సామాజిక న్యాయం సాధన దిశగా అవిశ్రాంతంగా అంబేద్కర్ పోరాటం చేశాడని పేర్కొన్నారు. బీజేపీ నేడు మతాన్ని ఆయుధం గా చేసుకొని కుల, మతాల మధ్య చిచ్చుపెడుతున్నారు.పేదలకు చేరువలో ఉన్న ప్రభుత్వ రంగాన్ని నాశనం చేస్తూ కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తుందన్నారు. రాజ్యంగాన్ని కనుమరుగు చేసే కుట్రలను ఓటుహక్కు ద్వారా బుద్ధి చెప్పాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశ సాధన కోసం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ముందుకు వెళ్తున్నారన్నారు. విద్యతోనే మార్పు సాధ్యమని భావించి గురుకుల పాఠశాలను ఏర్పాటుచేసి ఆరు లక్షల మందికి కేసీఆర్ విద్యను అందిస్తున్నారన్నారు. అంబేద్కర్ ఆలోచనతోనే మైనారిటీ లకు రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. నరేంద్ర మోడీ ,బీజేపీ ఈ దేశంలో రాజ్యంగాన్ని ఆగం చేయడానికి కుట్రలు చేస్తోందని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం ఈడీలు, సీబీఐలను అడ్డంపెట్టుకొని రాజ్యాంగ వ్యవస్థలను కాల రాస్తుందన్నారు. దళితుల అభ్యున్నతి కోసం దళిత బంధు లాంటి పథకాల ద్వారా మార్పు తెస్తున్నామన్నారు. కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబా మాట్లాడుతూ ప్రపంచ ధృవతారలలోఒకరు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. ఐక్యరాజ్యసమితి అంబేద్కర్ పుట్టినరోజుని ది వరల్డ్ నాలెడ్జ్ డేగా ప్రపంచ విజ్ఞాన దినోత్సవంగా జరపాలని చెప్పి పిలుపునిచ్చిందనానరు. ఇంత పెద్ద కీర్తి ప్రతిష్టలు ప్రపంచమంతా అంబేద్కర్ కు పెరుగుతూ ఉంటే అంబేద్కర్ భావాజాలాన్నే కాదు విగ్రహాన్ని కూడా భరించలేకపోతున్నారన్నారు. దేశంలో మన హక్కులను మనుస్మృతి ఆదాపాతాల్లోకి తొక్కిందన్న సంగతి గుర్తుపెట్టుకోవాన్నారు. మనుస్మృతికి వారసులు సంఘ్ పరివార్ శక్తులైతే 'మేము' రాజ్యంగాన్ని కి వారసులమన్నారు.అలాంటి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు.









అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మొత్తం రద్దు కావాలి,రిజర్వేషన్ ఉండకూడదనే లక్ష్యంగా బీజేపీ పనిచేస్తుందని ఆరోపించారు. బీసీ ప్రధానమంత్రి అని చెప్పుకుంటున్న బీజేపీ, బీసీలకు వ్యతిరేకంగా పోతుందన్నారు.. బీసీ కులగణన ను చేపట్టమంటే చేపట్టమని తెగేసి చెపుతున్నారు. బీజేపీ పట్ల నిరంతర అప్రమత్తతో ఉండాలన్నారు. రిటైర్డ్ ఐ.ఏ.ఎస్ చొల్లేటి ప్రభాకర్ మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్య పునాది కి పూలే అంబేద్కర్ ఆలోచనా విధానం గర్వించదగినదని రిటైర్డ్ ఐ.ఏ.ఎస్ చొల్లేటి ప్రభాకర్ అన్నారు.రాజ్యాంగ రచన వల్లనే నాలాంటి ఎంతోమంది ఐఏఎస్ లుగా ఉన్నతమైన స్థానంలో ఉన్నారు.బడుగులను చైతన్యం చేయడానికి పూలే, అంబేద్కర్ చేసిన కృషిని చూసి దేశం గర్విస్తుందన్నారు. దేశంలో పదే పదే అగ్ర కులాలు అధికారంలోకి వస్తున్నాయన్నారు. దీనికి కారణం ఎస్సీ.ఎస్టీ. బీసీ, మైనార్టీ ల మధ్య ఐకమత్యం లేకపోవడమే కారణమన్నారు. కార్యక్రమానికి ముందు ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను,గంజి మురళిధర్,కొండ వెంకన్న,ఔట్టి శంకరయ్య,మురారి మోహన్,చెరుకు పెద్దులు,కుర్రా శంకర్ నాయక్ సమన్వయం చేసిన కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడగు నాగార్జున ,ప్రముఖ రచయిత స్కైబాబ,ఎం.జి.యూ అధ్యాపకురాలు అనిత, రిటైర్డ్ ఎస్.ఈ దున్నా యాదగిరి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చక్రహరి రామరాజు, టిఎన్‌జిఓ జిల్లా అధ్యక్షులు శ్రవణ్ కుమార్,ఎస్సీ.ఎస్టి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బిక్షపతి, మల్లె పాక ఎంకన్న శంకర్ ముదిరాజ్ మహిళా ఉపాధ్యక్షురాలు సింగం లక్ష్మి కమలమ్మ దళిత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాదుగుల శ్రీను అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు కత్తుల జగన్ కత్తుల షణ్ముఖ ఎల్వి.యాదవ్,విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బకరం శ్రీనివాస్ మాదిగ,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆదిమూలం శంకర్,తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు మానుపాటి బిక్షం,దళిత నాయకులు పెరిక కరణ్ జయరాజ్, మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు అద్దంకి రవీందర్, మాజీ కౌన్సిలర్ యండ్జీ సలీం అవుట రవీందర్ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు మేకల వెంకన్న యాదవ్,మాలిగ యాదయ్య,అవాజ్ సంఘం జిల్లా కార్యదర్శి ఆశం,ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడగు ప్రభావతి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు కోడి రెక్క రాధిక రేమీడాలా పరుశరాములు జిట్టా నగేష్ సరోజ గాదె నరసింహ బొల్లు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.





కాంగ్రెస్ లో జోష్

- నిరుద్యోగ నిరసన ర్యాలీ సక్సెస్
- రేవంత్ రెడ్డికి జన నీరాజనం
- పాదయాత్రలో అభివాదం చేస్తూ ముందుకు
- మీటింగ్‌కు తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు



నవతెలంగాణ -నల్లగొండ

కాంగ్రెస్‌లో జోష్ కనిపిస్తోంది. ఆ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన నిరుద్యోగ నిరసన ర్యాలీ సక్సెస్ అయింది. ర్యాలీలో భాగంగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రకు జనం నుంచి స్పందన కని పించింది. వారికి అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. గడియారం సెంటర్లో నిర్వహించిన మీటింగ్ ప్రాంతం జనంతో కిక్కిరిసి పోయింది. రాత్రి 8 గంటల సమయంలో రేవంత్ చేరుకున్నారు. మర్రిగూడ బైపాస్ వద్ద ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత మర్రిగూడ బైపాస్ నుంచి పాదయాత్ర నిర్వహించారు.

నేతల్లో ఉత్సాహం..

నిరుద్యోగ నిరసన ర్యాలీ సక్సెస్ కావడంతో కాంగ్రెస్ నేతల్లో ఉత్సాహం కనిపిస్తుంది. డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్ ఈ కార్యక్రమ నిర్వహణ కోసం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఉమ్మడి జిల్లాలోని సూర్యాపేట, నకరేకల్, నాగార్జునసాగర్, దేవరకొండ, నల్లగొండ, భువనగిరి, ఆలేరు, తుంగతుర్తి, హుజూర్నగర్, కోదాడ ,మిర్యాలగూడ, మునుగోడు నియోజకవర్గ నేతలు చారులత, భరత్ చౌహాన్ తదితరులు జనసమీకరణకు పాటుపడ్డారు.

గడియారం చౌరస్తా లో తండు సైదులు గౌడ్ రాస్తారోకో. . .

కోమటిరెడ్డి అనుచరులు తమ ఫ్లెక్సీలు చించారని అందోళన..

నిరుద్యోగ నిరసన ర్యాలీకి టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తండు సైదులు గౌడ్ స్వాగతం తెలుపుతూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో నాఎదుగుదలను జీర్ణించుకోలేని కోమటిరెడ్డి తన అనుచరులతో ఫ్లెక్సీలను తొలగించారని ఆ దుండగులను తక్షణమే అరెస్టు చేయాలని తండు సైదులు గౌడ్ నల్గొండ జిల్లా కేంద్రంలో గడియారం సెంటర్లో రాస్తారోకో కార్యక్రమాన్ని చేపట్టారు.





చౌటుప్పల్‌లో రేవంత్‌రెడ్డికి ఘనస్వాగతం

నవతెలంగాణ-చౌటుప్పల్

టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి శుక్రవారం నల్లగొండలో నిర్వహించిన నిరుద్యోగ నిరసన ర్యాలీ కార్యక్రమానికి హైద్రాబాద్ నుండి నల్లగొండకు వెళ్తున్న సందర్భంగా చౌటుప్పల్ పట్టణకేంద్రంలో ఆయన కొద్దిసేపు ఆగారు. టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు రేవంత్‌రెడ్డిని గజమాల, శాలువాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ బ్లాక్, మండల, మున్సిపాలిటీ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్, నారాయణపురం మండల అధ్యక్షులు ఏపూరి సతీశ్, మాజీ ఎంపీపీ వాంకుడోతు బుజ్జి, నాయకులు రాచకొండ భార్గవ్, లగ్గోని వెంకటేశ్‌గౌడ్, జీంద్రు అంజిరెడ్డి, ఊదరి శ్రీను, బత్తుల శ్రీహరి, ఏనుగు రవీందర్‌రెడ్డి, నందగిరి యాదయ్య, కల్లెం దయాకర్‌రెడ్డి, ఎర్రగోని లింగస్వామి, అరవింద్‌రెడ్డి, ఎమ్‌డి.యూసుఫ్ పాల్గొన్నారు

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు సూర్యాపేట గారి సమక్షంలో

E.A No: 37 of 2021

IN

E.P. No: 45 OF 2009

Between:-

1. బీరవోలు లక్ష్మారెడ్డి,
2. కొత్తపల్లి సుధాకర్ రావు,
3. యార్లగడ్డ రవింద్రబాబు.

.....పిటిషనర్లు/డిక్రీ హోల్డర్స్.

మరియు

1. కట్కూరి రంగారెడ్డి (కీర్తి శేషులు)
2. రట్కూరి రత్నమాల

.....రెస్పాండెంట్స్/జెడ్జిమెంటు డెట్టార్స్

To

1. కట్కూరి భాస్కర్ రెడ్డి, తండ్రి: లేట్ రంగారెడ్డి, వయస్సు: 37 సం॥లు, వృత్తి: వ్యవసాయం, మరియు
2. కట్కూరి కవిత, తండ్రి: లేట్ రంగారెడ్డి, వయస్సు 32 సం॥లు వృత్తి: వ్యవసాయం, ఇరువురి నివాసం: దాసాయిగూడెం గ్రామము, సూర్యాపేట మండలము & జిల్లా.

.....ప్రపోస్డ్ రెస్పాండెంట్స్/యల్.ఆర్‌యస్ ఆఫ్ జె.డి.ఆర్. నెం:1

పై కేసులో లేట్ కట్కూరి రంగారెడ్డి గారి వారసులుగా మిమ్ములను చేర్చుటకు పై పిటిషను వేయనైనది. అందులో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినా మీకు ముట్టక తిరిగి వాపసు వచ్చుచున్నవి. కావున కేసు **తేది: 09-06-2023. మీ హాజరు నిమిత్తం** ఉన్నది. కావున మీరు స్వయంగా కాని లేదా వకీలు ద్వారా కాని పై వాయిదాకు పై కోర్టులో హాజరు కాగలరు. లేనిచో మీ పరోక్షములో కేసు తీర్మాణించబడును.

(కోర్టువారి అనుమతితో) ఇట్లు

గ్రంధి వెంకటేశ్వర్లు, బి.ఎ.ఎల్.ఎల్.బి

గడ్డల శ్రీనివాస్,

జక్కుల రేణుక,

న్యాయవాదులు

సూర్యాపేట.

సెల్: 9440574136



కిశోర బాలికలకు ఉచిత వృత్తి విద్య కోర్సులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

కిశోర బాలికలకు ఉచిత వృత్తి విద్య కోర్సులు నిర్వహిస్తున్నామని సీడీపీఓ మమత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 14 నుండి 18 సంవత్సరాల వయసు గల కిశోర బాలికలకు ఎస్ఏజీ నాన్ న్యూట్రిషన్ స్కీంలో భాగంగా టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. నల్లగొండలోని దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రంలో టైలరింగ్‌ను 45 రోజులపాటు ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందని చెప్పారు. మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్టు పరిధిలో 25 మందికి, బ్యూటీషియన కోర్సుకు 30 రోజులపాటు 25 మంది కిశోర బాలికలకు శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. ఆసక్తి కలిగిన బాలికలు విద్యార్హత కుల ధ్రువీకరణ పత్రాలతో ఆధార్ కార్డు జిరాక్స్ తో నాలుగు ఫోటోలతో మిర్యాలగూడలోని అర్బన్ కార్యాలయానికి సంప్రదించాలని కోరారు.

అంతర్గత రోడ్లకు రూ.50కోట్లు మంజూరు చేయాలి

నవతెలంగాణ-దేవరకొండ



దేవరకొండ పట్టణంలో అంతర్గత రోడ్లకు రూ.50కోట్లు మంజూరు చేయాలని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ పురపాలక, ఐటిశాఖ మంత్రి కేటీఆర్‌ను కోరారు. శుక్రవారం ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ మంత్రి కేటీఆర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ పట్టణంలో మిషన్ భగీరథ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ద్వార రోడ్లు అని గుంతల మయం కావడం జరిగిందన్నారు. పట్టణంలో రోడ్లకు రూ.50కోట్లు మంజూరు చేయాలని కోరారు.

మోడల్ పాఠశాల పనులను త్వరగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



మన ఊరు - మన బడి, మన బస్తీ - మన బడి కార్యక్రమం కింద ఎంపిక చేసిన మోడల్ పాఠశాలల్లో పనులు త్వరగా పూర్తిచేసి ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో మన ఊరు - మన బడి, మనబస్తీ-మనబడి కార్యక్రమం కింద ఎంపిక చేసిన పాఠశాలల్లో పెండింగ్ పనులపై పంచాయతీరాజ్, అర్అండ్ బి, విద్యమౌలిక వసతులు, అర్‌డబ్ల్యుఎస్ శాఖల ఈఈలు, డీఈలు, ఏఈలు, ఎంఈఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మండలంలో రెండు పాఠశాలల చొప్పున మోడల్ పాఠశాలలుగా ఎంపిక చేసిన పాఠశాలల్లో చిన్న చిన్న పనులు వుంటే త్వరగా పూర్తి చేసి శాసన సభ్యులతో సంప్రదించి ప్రారంభించాలని ఆదేశించారు. ఇప్పటి వరకు 32 పాఠశాలలు ప్రారంభం చేసినట్లు, మిగతా 30 మోడల్ పాఠశాలల్లో కూడా పనులు పూర్తి చేసి ప్రారంభించాలన్నారు. మండలం ల వారీ గా పెండింగ్ పనుల పై సమీక్షించి ఆదేశాలు జారీ చేశారు. 30 లక్షలు పై బడిన టెండర్ పిలవని పనులు తొందరగా టెండర్ ఖరారు చేసి పనులు మొదలు పెట్టాలని ఆదేశించారు. వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు తమకు కేటాయించిన మండలాలకు చెందిన ఎంపీడీవోలు, ఎంఈఓలు, హెడ్మాస్టర్లు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మెన్‌లు, సర్పంచులను సమన్వయం చేసుకొని పనులను వెంటనే పూర్తి చేయాలని ఆయన తెలిపారు. పనులు పూర్తయిన పాఠశాలలకు పెయింటింగ్ వర్కులు తొందరగా వేయించి, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బుగుప్తా, డీఈవో బిక్షపతి, పంచాయతీరాజ్ ఈఈ లు తిరుపతయ్య మాధవి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

- రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కందాళ ప్రమీల

నవతెలంగాణ-కేతపల్లి



ప్రభుత్వం నిర్వహిస్తున్న ఐకేపీ, పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కందాల ప్రమీల డిమాండ్ చేశారు. కేతపల్లి మండలంలోని కేతపల్లి, చీకటిగూడెం, ఉప్పలపాడు పిఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతు సంఘం, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రమీల మాట్లాడుతూ గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ధాన్యం తడిసి ముద్దయిందని చెప్పారు. వాతావరణం మార్పుల కారణంగా రైతులు ఆరబెట్టుటకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తూకాలు వేసిన బస్తాలు రోజు వానకి తడుస్తున్నాయని పేర్కొన్నారు. తేమ పేరుతో తూకంలో కోత పెడుతూ రైతుల వద్ద కొన్ని క్వింటాల ధాన్యాన్ని మిల్లర్లు సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే గుర్తించి, సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీలను సప్లై చేసి, ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, మండల కార్యదర్శి చింతపల్లి మారయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు కోట లింగయ్య, ఏళ్ల అశోక్‌రెడ్డి, చౌగోని నాగయ్య, సాదే నాగయ్య చంద్రు, వీరయ్య, సైదులు, రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.

ధాన్యం ఎగుమతి, దిగుమతుల్లో అలసత్వం వహిస్తే చర్యలు

- అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ



కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం ఎగుమతి, దిగుమతుల్లో మిల్లర్లు, లారీ డ్రైవర్లు అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని అవంతిపురం మార్కెట్ యార్డులో ఉన్న పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాన్ని, దామరచర్లలోని పలు ఐకేపీ కేంద్రాలను ఆయన డీఎస్ఓ వెంకటేశ్వర్లతో కలిసి సందర్శించి ధాన్యాన్ని పరిశీలించారు. మార్కెట్ యార్డ్ కార్యాలయంలో మిల్లర్లు, లారీ డ్రైవర్లతో సమావేశం నిర్వహించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటున్న కారణంగా ఎప్పటికప్పుడు ధాన్యాన్ని కొనుగోలు చేసి కాంటావేసి గన్ని సంచుల్లో నింపి ఎగుమతి కోసం సిద్ధంగా ఉంచాలన్నారు. కేంద్రాలలో ధాన్యపు బస్తాలు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు లారీల్లో ఎగుమతి చేయాలన్నారు. డబ్బులు ఇస్తేనే లోడ్లను ఎత్తడం సరైనది కాదని అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాలలో అకాల వర్షాల వల్ల తడిసిపోయిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు అధైర్య పడొద్దని కేంద్రాలకు వచ్చిన ప్రతి ధాన్యపు గింజను తప్పనిసరి కొనుగోలు చేస్తామని చెప్పారు. నాణ్యత విషయంలో రైతులు నిబంధనలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు అనిల్ కుమార్, గణేష్, సీల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ రామకృష్ణారెడ్డి, ఆలగడప పిఏసిఎస్ చైర్మెన్ రామకృష, మార్కెట్ కార్యదర్శి శ్రీధర్, సివిల్ సప్లై ఆర్ఐ సురేందర్, సింగ్ మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ ఉపకరణాల కోసం దరఖాస్తులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఆర్థిక సంవత్సరం 2023-24 కు సంబంధించి శారీరక, బధిర, అంధ, మానసిక దివ్యాంగుల సహాయార్థం 100 శాతం సబ్సిడీతో అర్హులైన దివ్యాంగులకు ఉపకరణాలు పొందేందుకు మే 5వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఐసీడీఎస్ పీడీ సుభద్ర శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెట్రోపిటైడ్, మోటర్ వెహికల్స్, బ్యాటరీ వీల్ చైర్స్, ల్యాప్టాప్స్, డైసీ ప్లేయర్స్, 4జి మొబైల్స్, మూడు చక్రాల రిక్షాలు, వీల్ చైర్స్, క్ర చెస్, హియరింగ్ హెడ్స్, వాకింగ్ స్టిక్స్, తదితర వస్తువుల కోసం tsobmms. cgg. gov. in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.



మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను దళిత కళామండలి వ్యవస్థాపకులు మాష్టార్జీ గురువారం రాత్రి ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, టీపీపీసీ ఉపాధ్యక్షులు చెరుకు సుధాకర్ గౌడ్ హాజరయ్యారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషిచేసిన మహనీయులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రత్నం పుష్ప నరసింహ, ప్రజా ప్రతినిదులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డికి వినతి పత్రం అందజేసిన వీఓఏలు

నవతెలంగాణ-చిట్యాలటౌన్



నిరుద్యోగ నిరసన ర్యాలీకి నల్గొండకు వెళుతున్న రేవంత్‌రెడ్డి చిట్యాలలో ఆగగా ఐకేపీ, వీఓఏలు శుక్రవారం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్ నేతృత్వంలో వినతి పత్రం అందజేశారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17 నుండి చిట్యాల మండలంలో నిరవదిక సమ్మె చేస్తున్నామని ఆయనకు వివరించారు. సమ్మె పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు కృషి చేయాలని వారు ఆ వినతి పత్రంలో రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు.



కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు


నవతెలంగాణ-పెద్దవూర

కార్మికులు ప్రాణ త్యాగాలతో సాధించుకున్న హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలరాస్తున్నాయని సీఐటీయూ మండల కన్వీనర్ దుబ్బారామ చంద్రయ్య అన్నారు. శుక్రవారం మేడే సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచంలో ఉన్న కార్మికుల త్యాగఫలమే మే డే పర్వదినమని ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించుకోవాలని తెలిపారు. మేడేను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు దోరపల్లి మల్లయ్య, దొంతాల నాగార్జున, ఊరే ప్రభాకర్, ఊరే యాదమ్మ, ఊరే అంజయ్య, వెంకటయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక

నవతెలంగాణ-చిట్యాల





పీఆర్టీయూ చిట్యాల నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గోలి స్లీవమ్మ ఏకగ్రీవంగా నియమితులయ్యారు. జిల్లా అధ్యక్షుడు డీవీఎస్ ఫణి కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాలం నారాయణరెడ్డి, గౌరవ అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాసులు వీరి నియామకాన్ని ప్రకటించారు. పూర్తిస్థాయి మండల కార్యవర్గాన్ని సమావేశం నిర్వహించిన అనంతరం ప్రకటిస్తారు.

సీసీటీవీల ఉచిత శిక్షణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ ఉమ్మడి జిల్లాకు సంబంధించిన నిరుద్యోగ యువతీ, యువకులకు ఎస్బీఐ ఆర్సేటి ఆధ్వర్యంలో సీసీటీవీ సర్వీసింగ్‌లో 13 రోజులపాటు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ఎస్బీఐ ఆర్సేటి డైరెక్టర్ ఈ. రఘుపతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ సమయంలో ఉచితంగా భోజన వసతి కూడా కల్పిస్తారని పేర్కొన్నారు. 19 నుండి 45 సంవత్సరాల మధ్య ఉండి పదవ తరగతి ఉత్తీర్ణులైన నిరుద్యోగ గ్రామీణ యువకులు ఎస్బీఐ ఆర్సిటీ రాంనగర్ నల్లగొండ నందు మే 10వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9701009265ను సంప్రదించాలని తెలిపారు.

'నవతెలంగాణ' కథనానికి స్పందన

- మేడం వచ్చారు...

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లా గిరిజన సంక్షేమ శాఖలో జరిగిన అవినీతిపై శుక్రవారం వచ్చిన "అవినీతి అనకొండలు" కథనానికి స్పందించి కమిషనర్ గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎస్. విజయలక్ష్మి శుక్రవారం జిల్లా కేంద్రానికి ఉదయం 10 గంటలకే వచ్చి ఎంక్వయిరీని ప్రారంభించారు. సంక్షేమ భవన్లోని డీటీడీఓ కార్యాలయంలో 54 మంది టైం స్కేల్ వర్కర్ల రికార్డులను పరిశీలించారు. అందులో నిబంధనలకు విరుద్ధంగా నియామకాలు జరిగినట్లుగా గ్రహించారు. ఇందులో భారీ మొత్తంలో డబ్బులు చేతులు మారినట్లుగా అనుమానాన్ని వ్యక్తపరిచారు. అప్పటి నియామక సమయంలో ఉన్న సంబంధిత సెక్షన్ విభాగాధిపతిని ఏం జరిగిందో రాసి ఇవ్వమని కోరారు. అందుకు అతను సరియైన సమాచారం ఇవ్వలేకపోయారని సమాచారం. కానీ గతంలో పనిచేసిన ఏవోను, రిటైర్డ్ డిటిడిఓ ను, వర్కర్లను ఎవరిని కూడా విచారణకు పిలవకుండా తూతు మంత్రంగ ఎంక్వయిరీ చేశారని ఫిర్యాదుదారులు మండిపడుతున్నారు. అక్రమంగా వర్కర్లను నియమించడం ఒక తప్పు అయితే, (310-311) తాత్కాలిక అకౌంట్ ద్వారా వేతనాలు ఇవ్వాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా ట్రెజరీ ద్వారా ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే 010-011 పద్దులో వేతనాలు ఇవ్వడం మరొక్క తప్పు అని బాధితులు పేర్కొంటున్నారు. ఈమధ్యకాలం లో మరో 29 మందిని కూడా టైం స్కేల్ వర్కర్లుగా తీసుకునేందుకు రంగం సిద్ధం చేశారని ఆరోపిస్తున్నారు. మొదటగా 54 మంది సర్వీసులను నిలిపివేస్తే అసలు విషయం బయటికి వస్తుందని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా ఉంటాయని అందువల్ల విచారణ ఇంతటితో ఆపకుండా పూర్తిస్థాయిలో జరిపించాలని, జిల్లా కలెక్టర్ కూడా విషయంపై స్పందించాలని కోరుతున్నారు.

నివేదిక అందజేస్తాను...

పూర్తిగా ఎంక్వయిరీ చేశాక ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తానని డిప్యూటీ డైరెక్టర్ ఎస్. విజయలక్ష్మి నవతెలంగాణకు తెలిపారు

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని గోరింకలపల్లి, మంగళపల్లి, నరసింహపురం గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాలలో రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం సేకరణలో జరుగుతున్న జాప్యాన్ని సంబంధిత జిల్లా స్థాయి అధికారులతో ఫోన్ లో మాట్లాడి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేసి తరలించాలని కోరారు. ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలని సూచించారు. రైతులు అధైర్య పడకుండా సంయమనం పాటించాలని సూచించారు. ప్రభుత్వం చివరి ధాన్యపు గింజ వరకు కొనుగోలు చేస్తుందని పేర్కొన్నారు. ఆమె వెంట మార్కెట్ సిబ్బంది, ఐకెపి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

30న పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నేడు ప్రభుత్వ ఆస్పత్రిలో అన్నదానం

నవతెలంగాణ-నల్లగొండ



ఈనెల 30న నల్లగొండ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్లో 1980-81 విద్యా సంవత్సరం పదవ తరగతి చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంను నిర్వహిస్తున్నట్లు ఐఎంఏ నీలగిరి ఉపాధ్యక్షులు, పూర్వ విద్యార్థిని డాక్టర్ అనిత రాణి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె స్థానికంగా మాట్లాడారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం జిల్లా కేంద్రంలోని ఐఎంఏ భవనంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ తరగతికి చెందిన పూర్వ విద్యార్థులు 11 మంది అకాల మరణం చెందారని వారి జ్ఞాపకార్థంగా శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో 450 మంది రోగులకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సమ్మేళనంలో అమెరికాలో స్థిరపడ్డ పూర్వ విద్యార్థులు కూడా పాల్గొంటారని తెలిపారు.

అమృత్ కాల్ పథకం ద్వారా సహకార సంఘాలకు మహర్దశ



నేషనల్ సెమినార్‌లో పాల్గొన్న డీసీసీబీ చైర్మెన్ గొంగిడి

నవతెలంగాణ-నల్లగొండ

రాబోవు 25సంత్సరాల కాలం లో సహకార సంఘములకు అమృత్ కాల్ పథకం ద్వారా మహర్దశ కలగనున్నదని టెస్కాబ్ వైస్ చైర్మెన్, డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చెన్నయ్ నగరంలో ఎన్ఏఎఫ్ ఎస్ ఓబి ఆధ్వర్యములో తెలంగాణ రాష్ట్ర సహకార అప్ ఎక్స్ బ్యాంక్ చైర్మెన్ కొండూరు రవీందర్‌రావు అధ్యక్షతన జరిగిన నేషనల్ సెమినార్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాబోవు 25 సవత్సరాలలో సహకార సంస్థల అభివృద్ధి, ఋణ మంజూరి, వాటి సభ్యులకు అందించు సేవలలో వాటి పాత్రను విషయంపై సెమినార్ నిర్వహించడమైందని తెలిపారు. భారత దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా సహకార బ్యాంకులు మరింత అభివృద్ధి చెంది బ్యాంకింగ్ రంగంలో కోఆపరేటివ్ బ్యాంకుల మార్కెట్ షేర్ 40శాతం కంటే మించే విధంగా కార్యాచరణ రూపొందించుతూ, సాంకేతిక ను అందిపుచ్చుకుని యువతను భాగస్వామ్యం చేస్తూ ముందుకు వెళ్లాలని తీర్మానించి నట్టు చైర్మెన్ కొండూరు రవీంద్రావుతో పాటు అయన తెలిపారు. సెమినార్లో డిసిసిబి చైర్మెన్ తోపాటు సీఈవో కె. మదన్ మోహన్ పాల్గొన్నారు.

మిల్లర్లపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణ వెల్లములలో కొనుగోలు కేంద్రం నుండి చిట్యాలలోని ఉదయ్ రైస్ మిల్లులో గత మూడు రోజుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని లారీల నుండి అన్లోడ్ చేసుకోకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండా శ్రీశైలం కోరారు. శుక్రవారం కొనుగోలు కేంద్రాలలో అక్రమాలను అరికట్టాలని, రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తాకు రెండు కేజీల చొప్పున తగ్గిస్తామని మిల్లర్లు పేర్కొనడం రైతులను దోపిడీ చేయడమే అన్నారు. జిల్లాలోని మునుగోడు, చిట్యాల, నార్కట్పల్లి, మరికొన్ని మండలాలలో ఒకటి నుండి రెండు కేజీల వరకు అదనంగా తూకం వేస్తున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా కొనుగోలు కేంద్రాల భూమి లీజు కోసం బస్తాకు రూపాయి చొప్పున వసూలు చేస్తున్నారని ఆరోపించారు. గతంలోనూ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, డీఎస్ఓ దృష్టికి తీసుకువచ్చామని అయినా కూడా రైతుల బాధలు తీరడం లేదని ఆవేదన చెందారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి కొనుగోలు కేంద్రాలను రోజువారీగా తనకి చేస్తూ అక్కడ జరిగే అక్రమాలను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పీ.నర్సిరెడ్డి బ్రాహ్మణ వెల్లంల రైతులు మైళ్ళ రామలింగయ్య, ఎస్.వెంకన్న, ఐతురాజు నరసింహ, మల్లయ్య, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా మేడే వారోత్సవాలు

- మే 1న పట్టణంలో బైక్ ర్యాలీ

నవతెలంగాణ-నల్లగొండ



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై మేడే పోరాట స్పూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని, వాడవాడలో ఘనంగా మేడే నిర్వహించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య కార్మికులకు పిలుపునిచ్చారు. నల్లగొండ పట్టణ ఎగుమతి దిగుమతి హమాలి వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం శుక్రవారం జిల్లా కేంద్రంలోని యూనియన్ ఆఫీస్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మే 1 నుండి 7 వరకు మేడే వారోత్సవాలు నిర్వహించాలని వారోత్సవాలలో అమరవీరుల ఫోటోలతో సభలు ర్యాలీలు నిర్వహించాలన్నారు. మే1 నుండి మే 30 సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం వరకు బీజేపీ మతోన్మాద విధానాలపై యూనియన్, మండల, జిల్లా స్థాయిలలో సెమినార్లు, కరపత్రాలు, సభలు, సమావేశాలు నిర్వహించి విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా మే ఒకటి సోమవారం ఉదయం 8 గంటల వరకు అన్ని యూనియన్ల ఆవిష్కరించుకుని 8.30 గంటల వరకు దొడ్డి కొమురయ్య భవన్‌కి చేరుకోవాలని, 9 గంటలకు నల్లగొండ పట్టణంలో జరిగే బైక్ ర్యాలీలో పట్టణంలోని వివిధ రంగాల కార్మికులందరూ పాల్గొన్నాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలి ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు అవురేషు మారయ్య, వీరయ్య, నాగరాజు, వెంకన్న,విరబాబు,తదితరులు పాల్గొన్నారు.

జేపీఎస్ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ-మర్రిగూడ



నార్కట్‌పల్లి

జూనియర్ గ్రామ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి చెల్లం పాండురంగారావు అన్నారు. శుక్రవారం మర్రిగూడ మండల కేంద్రంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రెగ్యులరైజేషన్ కోసం చేపట్టిన శాంతియుత నిరవధిక సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. జేపీఎస్‌లను రెగ్యులర్ చేయాలని, ప్రమాదాలకు గురైన కార్యదర్శుల కుటుంబాలను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ప్రజా



మర్రిగూడ

సంఘాల ఆధ్వర్యంలో సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో షాకీర్ మల్లేష్, లక్ష్మీ, శిరీష, గీత, రమాదేవి, నాగమణి, పద్మ, మౌనిక, రాకేష్, వెంకన్న, లింగస్వామి, బాబు, పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ :జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ చిట్యాల మండల ఎంపీడీవో కార్యాలయంలో శాంతియుత నిరవధిక సమ్మెను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని జీపీఎస్, ఓపీఎస్‌లు పాల్గొన్నారు.

నకిరేకల్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు సంవత్సరాల ప్రొఫెషనల్ కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి :రాష్ట్ర ప్రభుత్వం నియమించబడి నాలుగు సంవత్సరాల ప్రొబిషన్ కాలాన్ని పూర్తి చేసుకున్న జూనియర్ పంచాయతి కార్యదర్శులు ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ సమ్మెలోకి వెళ్లిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సమ్మెలో పంచాయతీ కార్యదర్శులు నరేష్ గీతాంజలి , అలంధర్ రెడ్డి, మాధవి కృష్ణారెడ్డి వెంకన్న , శ్రీకాంత్ రాంబాబు స్వరూప రాణీ రామస్వామి పాల్గొన్నారు. ఈ సమ్మెకు రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శి సుభానుద్దీన్ మద్దతు ఇచ్చారు.

యూత్ కాంగ్రెస్ నేతల నిరాహార దీక్షను విరమింపజేసిన వీహెచ్

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాలలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఓయూ విద్యార్థి నేత పల్లపు చందు ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం నిరాహార దీక్షను చేపట్టారు. దీక్షకు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్‌రెడ్డి, ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వీర్ల ఐలయ్య, బండ్రు శోభారాణి, ఏఎస్ రావ్ నగర్ కార్పోరేటర్ సోమ శేఖర్ రెడ్డి, వడ్డెగాని వెంకన్నగౌడ్, చెరుకు బాలకృష్ణ గౌడ్, యవగోని వెంకన్నగౌడ్, పల్లపు నరేందర్, గుంజ వెంకటేశ్, వంశీ, ఓర్సు సాయి దీక్షలో పాల్గొన్నారు. సాయంత్రం దీక్ష శిబిరాన్ని మాజీ టీపీసీసీ అధ్యక్షుడు వీ.హనుమంతరావ్, రాపోలు జయప్రకాష్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోకల దేవదాసుతో కలిసి సందర్శించారు. వారికి మద్దతు తెలిపి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు.



నిరసన సభకు బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-నాగారం

నేడు నల్లగొండ జిల్లా కేంద్రంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేపట్టిన నిరుద్యోగ నిరసన దీక్షకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం బయలుదేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుడుసు లింగయ్య యాదవ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కన్నెబోయిన వెంకట బిక్షం, నాతి వీరమల్లు, కమటం శ్రీనివాస్, పంది శ్రీను, ఎలామా, కంటి సోమన్న, దాసరి అవిలయ్య తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల పట్టణ యువజన కాంగ్రెస్ కమిటీ రద్దు

నవ తెలంగాణ -నేరేడుచర్ల

నల్లగొండ పార్లమెంటు సభ్యులు, మాజీ పీసీసీ అధ్యక్షులు నలమాద ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశానుసార గురువారం జరిగిన నేరేడుచర్ల పట్టణ యువజన కాంగ్రెస్ నూతన కమిటీ అధ్యక్షుడిని,కమిటీని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు హుజూర్‌నగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కుక్కడపు.మహేష్ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేరేడుచర్ల పట్టణ యువజన కమిటీ నూతన అధ్యక్షుల తదుపరి నియామకం ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో త్వరలో జరగనున్నట్లుగా ఆయన తెలిపారు.

స్టడీ సర్కల్‌లో ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులముల స్టడీ సర్కిల్, సూర్యాపేట బ్రాంచి యందు వివిధ పోటీ పరీక్షలకు ఫౌండేషన్ కోర్సు స్టేట్ సర్వీసెస్, బ్యాంకింగ్, రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్.బి) స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నిర్వహించే ఉద్యోగ ప్రకటనలకు 5 నేలల ఉచిత రెసిడెన్షియల్ నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కులల వారు ఏదేని డిగ్రీ ఉతీర్ణులైన సూర్యాపేట జిల్లా నిరుద్యోగ అభ్యర్థుల నుండి దరఖాస్తులు తీసుకోనున్నట్టు తెలిపారు.దరఖాస్తులను www.tsstudycircle.co.in వెబ్ సైట్ ద్వారా ఈ నెల 28 నుండి మే 14 వరకు ఆన్ లైన్ ద్వారా చేసుకోవాలని తెలిపారు.ఎంట్రన్స్ పరీక్ష మే 21 ఉదయం 11:00 గంటల నుంచి ఒంటి గంట వరకు జిల్లా కేంద్రం సూర్యాపేట లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంట్రన్స్ పరీక్షలో మెరిట్ ప్రకారం 100 మంది అభ్యర్థులకు జూన్1 నుండి అక్టోబర్ 31వరకు 5నెలలు ఉచిత భోజన వసతి కల్పించనున్నట్టు తెలిపారు. టీఎస్ఎస్‌సీ స్టడీ సర్కిల్, సూర్యాపేట లో శిక్షణ ఇవ్వబడుతుందని అలాగే ఇంతకు పూర్వం ప్రభుత్వ శిక్షణ పొందిన వారు గతంలో 11 జిల్లా బ్రాంచి లలో ఎక్కడైనా రెగ్యులర్ 5నెలల ఫౌండేషన్ కోర్స్ స్టేట్ స్టడీ సర్కిల్, హైదరాబాద్ వద్ద సివిల్ సర్వీసెస్ కోసం కోచింగ్ పొందిన అభ్యర్థులు ఈ కోర్స్ కొరకు దరఖాస్తు చేయుటకు అర్హులు కారు అని తెలిపారు. ఇతర వివరాల కోసం సి హెచ్.రాములు, హనరరీ డైరెక్టర్, సెల్ : 9989129935ను సంప్రదించాలని తెలిపారు.

కార్మిక రంగాన్ని విస్మరిస్తున్న కేంద్ర ప్రభుత్వం



- ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు

నవ తెలంగాణ సూర్యాపేట కలెక్టరేట్

కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని కార్మిక రంగాన్ని విస్మరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు కార్మిక లోకానికి పిలుపునిచ్చారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ ధర్మ బిక్షం భవనంలో తెలంగాణ సివిల్ సప్లై హమాలి యూనియన్ సమావేశం జిల్లా కార్యదర్శి మేకల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 44 చట్టాలను రద్దు చేస్తూ నాలుగు కొడులుగా విభజన చేస్తూ కార్మికులకు పొట్ట కొట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆయన అన్నారు. పెట్టుబడిదారులకు కార్పొరేట్ రంగాలకు పెద్దపీట వేసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీసం పని భద్రత కల్పించలేని పరిస్థితి ఈ పాలకుల వ్యవహరిస్తున్నారని ఆయన దుయపెట్టారు. కార్మిక రంగ సమస్యలను ప్రతిబింబించే విధంగా కార్మిక వ్యతిరేకంగా పనిచేస్తున్న పాలకులకు కనువిప్పు కలిగే విధంగా ప్రపంచ కార్మికుల దినోత్సవం ఘనంగా నిర్వహించాలని ఆయన కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏ ఐ టి యు సి రాష్ట్ర మాజీ కార్యదర్శి ఉజ్జని రత్నాకర్ రావు, జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు, నియోజకవర్గ గౌర అధ్యక్షులు చామల అశోక్ కుమార్, సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా కార్యదర్శి బి శ్యాంసుందర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జి రాజారాం, నియోజవర్గ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్, కోశాధికారి గాలి కృష్ణ, గౌరీ నాయుడు శ్రీనివాస్ పి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

తొండ ఐకెపిలో అధిక తూకంతో రైతులను మోసం చేస్తున్న నిర్వాహకులు

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మండలం తొండ గ్రామంలోనీ ఐకెపి సెంటర్లో అవినీతి కుంభకోణం అధిక తూకంతో రైతులను మోసం చేస్తున్న అధికారులు సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్ల ఐకెపి సెంటర్ తూకంలో మోసం చేస్తున్నారు.శుక్రవారం తొండ ఐకేపీ సెంటర్లో ఒక బస్తా కి ఆరు కిలోల నుండి 7 కిలోలు ఎక్కువ తూకం ధాన్యం కాటా వేయడం తో రైతులు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అడ్డుకున్నారు.ఈ సందర్భంగా జీఎంపిఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య మాట్లాడుతూఐకేపీ సెంటర్ ఓపెన్ అయిన నాటి నుండి నేటి వరకు ఎన్ని బస్తాలు అయితే కాంటాలు జరిగినయో వాటన్నిటిని రికవరీ చేసి రైతులకు ఇవ్వాలని కోరారు. తడిసి ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్‌చేశారు. మండల కేంద్రంలో ఉన్న ఐకేపీ సెంటర్లు అన్నిటిని సంబంధిత అధికారులు తక్షణమే సర్వే చేసి తప్పుడు తూకాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వేల్పుల సమ్మయ్య, పేరాటి కొమురయ్య, బండారు వెంకన్న, గొలుసుల వెంకన్న, దారావత్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ రమణారెడ్డి..

సంఘటన స్థలానికి చేరుకున్న తహసీల్దార్ రమణారెడ్డి కాంటాలను పరిశీలించారు. ఈరోజే కాంటా మిషన్‌లో తప్పిదం జరిగిందని వెంటనే కాంటా మిషన్‌ను మార్పించి తూకం వేసిన బస్తాలను మళ్లీ తూకం వేయించామని తెలిపారు. అదేవిధంగా ఐకేపీ సెంటర్లలో ఉన్నటువంటి కాంటాలను పరిశీలిస్తామని తెలిపారు..

మహిళలు అన్ని రంగాల్లోనూ ముందున్నప్పుడే అభివృద్ధి



నవతెలంగాణ-హుజూర్‌నగర్

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినప్పుడే సమాజం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని బీసీ మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు గూడెపు దీప అన్నారు. శుక్రవారం స్థానికంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సమాజంలో 52 శాతం ఉన్న బీసీ జనాభా కనుగొనంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదన్నారు. బీసీ జన గణన వెంటనే చేపట్టాలన్నారు. మహిళలు ఆర్థికంగా రాజకీయంగా ఉద్యోగ పరంగా అభివృద్ధి చెందినప్పుడే సమాజం అభివృద్ధి సాధిస్తుందన్నారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శిగా శ్రీపాద అర్చనాదేవిని నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం హుజూర్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు ధూళిపాల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు, ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, జక్కుల వెంకటేశ్వర్లు, జక్కుల సీతమ్మ, తాళ్లూరు విజయ, దొంతగాని మమత, బొల్లం వీర కుమారి, పార్వతి, గడ్డం ఉమా, శెట్టి ఉమా చంద్రకళ పాల్గొన్నరు.

అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలివ్వాలి

నవతెలంగాణ-చిలుకూరు



అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నరసాని వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని బేతావోలు గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి 7 లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఆవాస్ యోజన పథకం కింద పేదలకు ఇల్లు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి పేదలను విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సొంత స్థలం ఉంటే ఇంటి నిర్మాణానికి మూడు లక్షల రూపాయలు ఇస్తామని విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మైలార్శెట్టి లింగయ్య, గట్టు లింగయ్య , నారసాని వీరస్వామి, గద్దపాటి నాగమణి పాల్గొన్నారు.

బీఎస్పీలో చేరిన ఉల్లెందుల శ్రీను

నవతెలంగాణ-కోదాడరూరల్

బహుజన సమాజ్ పార్టీలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉల్లెందుల శ్రీను బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ సమక్షంలో హైదరాబాదులో శుక్రవారం చేరారు. ఈ సందర్భంగా పిల్లుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గంలో రోజు రోజుకు పుంజుకుంటుందని తెలిపారు.



లచ్చయ్య మృతి బాధాకరం

నవతెలంగాణ-పెన్ పహాడ్

లచ్చయ్య మృతి బాధాకరమని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నక్క లచ్చయ్య శుక్రవారం గుండెపోటుతో మృతి చెందగా విషయం తెలుసుకున్న మంత్రి గ్రామానికి వచ్చి లచ్చయ్య మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సంతాపం తెలియచేశారు. నివాళులు అర్పించిన ఎంపీపీ నెమ్మాది బిక్షం, జెడ్పీటీసీ జీడి బిక్షం, మండల అధ్యక్షులు దొంగరి యుగంధర్, పిఏసిఎస్ చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు, జిల్లా నాయకులు మామిడి అంజయ్య, పార్టీ మండల యూత్ అధ్యక్షులు అనంతుల శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ చెన్ను శ్రీనివాసరెడ్డి, సత్యనారయణ, దేవయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు భార్గవ్, సోషల్ మీడియా బాలుమల్లు రవియాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రేమ ఆప్యాయతలతో మానసిక వ్యాధిని తగ్గించవచ్చు

- డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి

నవతెలంగాణ-కోదాడరూరల్

కుటుంబ సభ్యుల ప్రేమ ఆప్యాయతలతో మానసిక వ్యాధిని తగ్గించవచ్చు అని జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. శుక్రవారం జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. మంచి చికిత్స కుటుంబ సభ్యుల సహకారం ప్రేమ ఆప్యాయతలతో మానసిక రోగులు ప్రశాంతమైన జీవనాన్ని గడపగలుగుతారని తెలిపారు. ఒత్తిడి లేని జీవితం గడిపేందుకు కృషి చేయాలని అన్నారు.

అనంతరం మానసిక వైద్యురాలు డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మానసిక సమస్యలు ఉన్నవారికి మందులు పంపిణీ చేశారు. మానసిక సమస్యలు ఉన్న వారి వివరాలు గోప్యంగా ఉంచుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుమాంజలి, పబ్లిక్ హెల్త్ నర్స్ కెజియా , హెచ్ ఈఓ సురేంద్ర, ఆరోగ్య కార్యకర్తలు రూపవతి కళ్యాణి, కల్పన, ప్రమీల, రాధా, జయమ్మ వీరలక్ష్మి, రజియా, కల్పన తదితరులు ఉన్నారు.



చిన్నారులను ఆశీర్వదించిన మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాకేంద్రంలో త్రివేణి పంక్షన్ హాల్‌లో శుక్రవారం జరిగిన ఆంధ్రజ్యోతి రిపోర్టర్ సిరికొండ సైదులు- రేణుక దంపతుల కుమారులు హేమంత్ సాయి- సుమంత్ సాయిల నూతన పట్టు వస్త్రలాంకరణ మహోత్సవానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు,బూర బాల సైదులు గౌడ్, తూడి నర్సింహ రావ్, జర్నలిస్ట్ లు తదితరులు పాల్గొన్నారు.



మౌలిక వసతుల కల్పనకు కృషి

నవతెలంగాణ- నేరేడుచర్ల

ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంపరిధిలో మౌలిక వసతుల కల్పనపై శుక్రవారం స్థానిక పీహెచ్‌సీలో జన ఆరోగ్య సమితి సమావేశం వైద్యధికారిణి నాగిణి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన మౌలిక వసతులు,నెలకొన్న సమస్యలు,ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా, కంటి వెలుగు కార్యక్రమం ప్రగతి, ఇతర ఆరోగ్య కార్యక్రమాలు గురించి చర్చించారు. . ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమావేశ మందిరం ఏర్పాటుకు కృషి చేస్తానని పాలకవీడు ఎంపీపీ గోపాల్ చెప్పారు. పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రపరచాలని తీర్మానించారు. జన ఆరోగ్య సమితి సమావేశం ప్రతినెల మూడవ శనివారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలోవైద్యాధికారి నాగిని, పాలకవీడు మండల ఎంపిపి బి .గోపాల్,నేరేడుచర్ల మండల తహశీల్దార్..సరిత,ఎంపిడివో.శంకరయ్య , ఐ సి డి ఎస్ సూపర్వైజర్ . రాజ్యలక్ష్మి, పిహెచ్ సి సూపర్వైజర్లు .శ్యాంసుందర్ రెడ్డి,.జయమ్మసీనియర్ అసిస్టెంట్ .త్రినాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి



నవతెలంగాణ -చివ్వేంల

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని కార్యదర్శులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట కార్యదర్శులు శాంతియుత సమ్మె చేపట్టారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బక్కయ్య,మధు,అశోక్,అరవింద్,సంతోష్,రజిని,గ్రీష్మ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల న్యాయపరమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని జె పి ఎస్ లు సమ్మెబాట పట్టారు.శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శాంతియుత నిరవధిక సమ్మెలో పాల్గొని తమ వైఖరిని ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షులు నోముల జగదీష్,ఉపాధ్యక్షురాలు ఎనగందుల వెంకటలక్ష్మి,ట్రెజరర్ బరపటి కృష్ణ,నజీర్,పులిమామిడి శ్రీకాంత్ రెడ్డి, శ్రీధర్,నవీన్,దుండి రమేష్,శేఖర్,దత్తు, భీమారెడ్డి,జ్యోతి,శ్వేత,చైతన్య,వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మోతే : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని జేపీఎస్ మండల అధ్యక్షులు పోలబోయిన సురేష్ ప్రభుత్వం డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో వారు సమ్మె దిగారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు నగేష్ సతీష్ రెడ్డి సంపత్ నాగరాజు పూర్ణ చందర్ సింధు కవిత పాల్గొన్నారు.



అర్వపల్లి : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యుల్ చేస్తూ వెంటనే చేస్తూ జీఓ విడుదల చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నల్ల బ్యాడ్జీలను ధరించి శుక్రవారం నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు .నవీన్ రెడ్డి నెహ్రూ నాయక్.రాజశేఖర్ రెడ్డి. మూర్తి జ్యోత. లింగయ్యమహాలక్ష్మి. ఫర్హానా.కావ్య శ్రీనివాస రాజు లో పాల్గొన్నారు

అవినీతిపై చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు



నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవాలని ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదేశం మేరకు హుజూర్‌నగర్ మున్సిపాలిటీ వచ్చిన అడిషనల్ కలెక్టర్ హేమంత్ పాటిల్ కేశవ్‌కు శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావణ్ కుమార్ వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో కొంతమంది మునిసిపాలిటీకి 10 శాతం స్థలం కేటాయించకుండా ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ వెంచర్లువేస్తున్నారని అటువంటి వెంచర్లను తొలగించాలన్నారు. ప్రభుత్వ స్థలాలకు ఎస్ఎస్ మెంట్ నెంబర్లు కేటాయిస్తూ ప్రభుత్వ భూములను ఆక్రమిస్తూ అవినీతికి పాల్పడుతున్నారన్నారు. 13వ వార్డులో స్మశాన వాటికకు దారిని ఏర్పాటు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తేజావత రవి నాయక్, కోతి సంపత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దోమల ద్వారా వ్యాప్తి చెంది వ్యాధులపై అవగాహన తప్పనిసరి

- జిల్లా మలేరియా అధికారిణి డాక్టర్ సాహితి



నవతెలంగాణ -తుంగతుర్తి

దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారిణి డాక్టర్ సాహితి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దోమల ద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, మెదడువాపు, ఫైలేరియా లాంటి వ్యాధులు వ్యాపిస్తాయన్నారు. దోమల లార్వాలను పెరగకుండా ప్రతి శుక్రవారం ఫ్రైడే- డ్రైడే ని నిర్వహించాలన్నారు.అనంతరం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఫ్రైడే డ్రైడే కార్యక్రమం పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ నాగు నాయక్, డాక్టర్ మమత ,హెల్త్ ఎడ్యుకేటర్ షాబుద్దీన్, హెచ్ ఈ ఓ సముద్రాల సూరి ,ల్యాబ్ టెక్నీషియన్లు చొక్కయ్య,వేణుగోపాల్ ఫార్మసిస్ట్ నాగరాజు,సతీష్, హెల్త్ అసిస్టెంట్లు గాజుల సోమయ్య, నవీన్, ఏఎన్ఎం రజిత ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని యాతవాకిళ్ళ గ్రామంలో శుక్రవారం అనారోగ్య కారణంగా, వివిధరకాలుగా, వైద్యఖర్చుల నిమిత్తం, డబ్బులు పెట్టుకున్న లబ్ధిదారులకి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పర్వతమ్మ, మట్టయ్య, నాగయ్య, గుర్రం శ్రీను, బండి సైదిరెడ్డిలకు చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ నరసింహ రాజ, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య పార్టీ గ్రామ అధ్యక్షులు బుడిగ నాగులు, ప్రధాన కార్యదర్శి గొట్టం ప్రకాష్, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కుర్రి కాశయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఎల్లావుల నాగయ్య వార్డు మెంబర్లు కొత్తూరు వెంకన్న, కాటాల లింగయ్య,షేక్ పిట్ట సైదులు, బైరి శ్రీను,వేముల సైదమ్మ, నాయకులు బాలు నాయక్, పల్లె మట్టయ్య,రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

'జాతీయస్థాయిలో ఆడే విధంగా కృషి చేయాలి'



నవతెలంగాణ-కోదాడరూరల్

జాతీయస్థాయిలో కబడ్డీ ఆడే విధంగా విద్యార్థులు కృషి చేయాలని కబడ్డీ అకాడమీ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కబడ్డీ కోచ్ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఖేలో ఇండియా పథకం ద్వారా పట్టణ పరిధిలోని కేఆర్ఆర్ కళాశాలలో గల క్రీడా మైదానంలో మంజూరు అయినా కబడ్డీ అకాడమీని స్పోర్ట్స్ ఆయన పరిశీలించి మాట్లాడారు. కోదాడ పట్టణంలో గల కబడ్డీ అకాడమీ అన్ని హంగులతో త్వరలో ప్రారంభం అవుతుందన్నారు. ఈ ఇన్స్పెక్షన్ లో రోజు జరుగుతున్న కబడ్డీ ప్రాక్టీసు, క్రీడా మైదానం, వనరులు, క్రీడాకారులను పరిశీలన చేశామన్నారు. ఇంత మంచిగా క్రీడాకారులను తీర్చిదిద్దుతున్న నామా నరసింహారావును అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారులు వెంకట్‌రెడ్డి, జాతీయ కబడ్డీ క్రీడాకారులు కోచ్ నామ నరసింహరావు, కళాశాల ప్రిన్సిపాల్ నాగు, క్రీడాకారులు పాల్గొన్నారు.

రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



నవతెలంగాణ- భువనగిరిరూరల్

మండల పరిధిలోని చందుపట్ల గ్రామ రైతు ఇంద్ర పల్లి భూమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన కుటుంబానికి చందుపట్ల బ్యాంకు తరపున రూ.30 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు చైర్మన్ మందడి లక్ష్మీ నరసింహ రెడ్డి, వైస్ చైర్మన్ ఎలిమినేటి మల్లారెడ్డి, డైరెక్టర్లు బాలుగూరి మధుసూదన్ రెడ్డి, సుబ్బురు మహేందర్, బ్యాంకు సీఈవో దంతూరి నరసింహ, బ్యాంకు సిబ్బంది గుర్రం నాగరాజు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



నవతెలంగాణ -యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో శుక్రవారం మండలంలోని వంగపల్లి గ్రామానికి చెందిన 9 మందికి, పెద్ద కందుకూరు గ్రామం కి చెందిన ఇద్దరికీ కళ్యాణ్ లక్ష్మి చెక్కులను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మిట్ట వెంకయ్య, వంగపల్లి ఎంపీటీసీ రేపాక మౌనిక మహేందర్, ఉపసర్పంచ్ రేపాక స్వామి , యూత్ నాయకులు కానుగు అనిల్, రేపాక నవీన్, తదితరులు పాల్గొన్నారు.

పీర్ వెరిఫికేషన్‌పై అవగాహన

- **జిల్లాకు అవార్డులు వచ్చేలా చూడాలి**
- **కలెక్టర్ పమేలా సత్పతి**

నవతెలంగాణ- భువనగిరిరూరల్



పీర్ వెరిఫికేషన్ పై ఎంపీడీవోలు, ఎంపీఓ లకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అవగాహన కల్పించగా, జిల్లాకు అవార్డులు వచ్చేలా చూడాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. శుక్రవారం స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2023 కు సంబంధించి పీర్ వెరిఫికేషన్‌కు డీఆర్‌డీఓ ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2023 కు గాను ప్రతి మండలం నుంచి జనాభా ఆధారంగా మూడు కేటగిరీలుగా, 2000 లోపు జనాభా, 2000 నుంచి 5000 జనాభా, 5000 పై జనాభా గల గ్రామపంచాయతీలుగా విభజించినట్లు తెలిపారు. ప్రతి కేటగిరీలో ఐదు గ్రామపంచాయతీలను ఎంపిక చేసిన జిల్లాకు పంపవలసిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మే ఒకటవ తేదీ నుంచి ప్రారంభమయ్యే పీర్ వెరిఫికేషన్ పై ఎంపీడీవోలు ఎంపిఓలకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ వెరిఫికేషన్ లో ప్రతి మండలానికి ఒక టీం ముగ్గురు చొప్పున ఏర్పాటు చేసి , ఒక మండల టీం పక్క మండలానికి వెళ్లి ఆమని గ్రామపంచాయతీలలో సర్వే నిర్వహించాల్సి ఉంటుందన్నారు. సర్వే ఫలితాలను సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆన్లైన్లో నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఉపాధి హామీ చట్టం అమలులో భాగంగా జిల్లాలోని 17 మండలాల్లో అన్ని గ్రామ పంచాయతీలలో పని కోరిన కూలీలందరికీ పని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, గ్రామీణ అభివృద్ధి అధికారి ఉపేందర్ రెడ్డి, అదనపు డి ఆర్ డి ఓ నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, జిల్లాలోని వివిధ మండలాల ఎంపీడీవోలు, ఎంపీఓ లు, స్వచ్ఛ భారత్ మిషన్ జిల్లా కన్సల్ టెంట్లు పాల్గొన్నారు.

జిల్లాలో సాగునీరు ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉండాలి

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్**

నవ తెలంగాణ -ఆలేరుటౌన్



జిల్లాలో సాగునీటి సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందన ఉన్నాయని, ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉండాలని, పనులు వేగవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. శుక్రవారం పట్టణకేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలేరు, భువనగిరి, తుంగతుర్తి నియోజకవర్గాల పరిధిలో ప్రజల చేత ఎన్నికైన శాసనసభ్యులు గొంగిడి సునీత , పైళ్ల శేఖర్ రెడ్డి ,గాదరి కిషోర్ కుమార్ తాగునీటి ప్రాజెక్టుల కోసా కృషి చేయాలని కోరారు. ప్రాజెక్టులపై పురోగతి లేకపోవడం, భూములు కోల్పోయిన వారికి తగిన నష్టపరిహారం చెల్లించకపోవడంతో జిల్లాలోని బీఎస్ తిమ్మాపురం, లప్ప నాయక్ తండ వాసులు దీక్షలు చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. మూసీకి ప్రత్యామ్నాయంగా గోదావరి జలాల పంపకం జరగాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బునాది గాని కాల్వ ద్వారా నియోజకవర్గంలోని ఆలేరు, ఆత్మకూరు మండలాలకు నిరందించాలన్నారు. ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని స్థానిక శాసనసభ్యురాలు గొంగిడి సునీత హామీ ఇచ్చారని ,అమలు చేయాలని కోరారు. ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా ఏర్పాటు చేయాలన్నారు.ఆలేరు నియోజకవర్గంలోని ప్రతి ఎకరం మగానిగా మార్చే ప్రజల, రైతుల చిరకాల వాంఛ గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణం, నియోజకవర్గం అభివృద్ధి పనుల్లో భాగంగా ఉన్నట్టా, లేనట్టా పాలకులు తేల్చాలన్నారు. గంధమల్ల చెరువుతో అలుగులు బోసి జీవనదిగా పారేదన్నారు. ప్రాజెక్టు నిర్మాణంతో జలకళ ఏర్పడుతుందన్నారు. ఆలేరు నియోజకవర్గ ప్రజలకు ప్రాజెక్టు గుండెకాయ లాంటిదన్నారు. ప్రభుత్వ రికార్డులలోనే గంధ మల్ల నుండి జీవనది పారుతున్నట్టు ఉందని వివరించారు. గత 40 ఏండ్ల నుండి కమ్యూనిస్టులు, వామపక్ష , కాంగ్రెస్ ,టీఆర్ఎస్ ఇతర అన్ని పక్షాలు , ప్రాజెక్టు కోసం ఉద్యమించాయని గుర్తు చేశారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం ప్రభుత్వం నుండి ఉలుకు పలుకు లేకపోవడంతో నియోజకవర్గ రైతులు, ప్రజలు అయోమయ పరిస్థితుల్లో ఉన్నారన్నారు. మండలాల్లో సాగు భూమి పెరుగుతుందన్నారు. భూగర్భ జలాలు పెంపొందించబడతాయన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించబడతాయన్నారు. ప్రభుత్వం మొదటగా భారీ నీటి పారుదల శాఖచే,

గంధ మల్ల ప్రాజెక్టు నిర్మాణం కొరకు 9.28 టీఎంసీల కెపాసిటీ నిర్ణయించిందని , ప్రాజెక్టు డిజైన్ చేసిన విధంగా, వెంటనే గంధమాల ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభించాలని ప్రజల రైతుల పక్షాన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు, ఎంఏ.ఇక్బాల్ , మండల కార్యదర్శి దుప్పటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తపాలా శాఖ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-గుండాల



మహిళలు,ఆడపిల్లల అభ్యున్నతికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న అనేక స్కీమ్ లు తపాలా శాఖలో అందుబాటులో వున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ అడిషనల్ సూపరింటెండెంట్ కొండ భూమయ్య అన్నారు.శుక్రవారం మండలంలోని అనంతారం గ్రామంలో బీపీఎం లక్ష్మినర్సయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మహిళలకు మహిళ సమ్మాన్ సేవింగ్స్ ఖాతా, సుఖన్య సమృద్ధి యోజన పథకాలపై అవగాహన కల్పించారు.తపాలా శాఖలో మహిళ సమ్మాన్ సేవింగ్స్ ఖాతా అందుబాటులో వుందని మహిళలు,ఆడపిల్లలు దరఖాస్తు ఫారం,ఆధార్ కార్డు,పాన్ కార్డులతో గ్రామంలోని ప్రతి కుటుంబంలో ఒక ఖాతా తెరిచి వుండాలన్నారు..2022-2023 సంవత్సరంలో ఆర్పీఎల్ఐ లో జిల్లాలో మీ గ్రామ బీపీఎం లక్ష్మినర్సయ్య ప్రథమ స్థానంలో నిలిచి ప్రశంసా పత్రం అందుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం కొత్తగా ఖాతా తీసిన మహిళలకు మహిళ సమ్మాన్ సేవింగ్స్ ఖాతా బుక్కులను ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుమ్మరికుంట్ల రాజారత్నం,కంటి వెలుగు వైద్యురాలు రఖూన్నీరాణి,ఏఎన్ఎం రజియా మహిళలు మంజుల,రమాదేవి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సదరం క్యాంపు సర్టిఫికెట్‌కు మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలి

- **జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఉపేందర్ రెడ్డి**

భువనగిరి రూరల్ :సదరన్ క్యాంపు రెన్యువల్ దరఖాస్తులు, నూతనంగా సదరం సర్టిఫికెట్ కావాలనుకునేవారు మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ఉపేందర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 2023 సంవత్సరానికి గాను అంగవైకల్యం గల అభ్యర్థులు ఆర్థోపెడిక్ అనగా శారీరక లోపం కలవారు మే ఆరవ తేదీన , 11వ తేదీన, 20వ తేదీన 27వ తేదీన ఒక్కొక్క స్లాట్ లో కొత్తవి 30, రెన్యువల్ కు సంబంధించిన 10 ఉన్నట్లు మీసేవ దరఖాస్తులు డేట్ వచ్చిన ప్రకారం క్యాంపుకు హాజరుకావాలని కోరారు. కంటి లోపం కలవారు మే 17వ తేదీన హాజరుకావాలని ఒక్కొక్క స్లాట్ లో కొత్తవి 15 ఉన్నట్లు, రెన్యువల్స్ 20, మానసిక రుగ్మత కలవారు మే 8వ తేదీన హాజరుకావాలని, కొత్త స్లాట్లలో 30, రెన్యువల్ ఒక్కొక్క స్లాట్ లో 10 ఉన్నట్లు, వినికిడి లోపం ఉన్నవారు మే 9 వ తేదీన హాజరుకావాలని ఒక్కొక్క స్లాట్ లో కొత్తవి 40 ఉన్నట్లు, రెన్యువల్ కు వరకు ఒక్కొక్క స్లాట్ లో 10 ఉన్నట్లు తెలిపారు. మీసేవ కేంద్రంలో బుక్ చేసుకున్న తేదీ నాడు మాత్రమే సంబంధిత వికలాంగులు ఏరియా ఆసుపత్రి భువనగిరికి ధృవపత్రాలతో అనగా ఆధార్ కార్డు, ఫొటో, రేషన్ కార్డు, ఓటర్ కార్డు, డాక్టర్ రిపోర్టులు తీసుకొని సదర క్యాంపుకు హాజరుకావాలని కోరారు. మీ సేవలో స్లాట్లు మే 4వ తేదీ ఉదయం 11 గంటలకు అందుబాటులో ఉంటాయని తెలిపారు.



బేటీ బచావో బేటీ పడావో సమన్వయ సమావేశం

- **హాజరైన కలెక్టర్**

నవతెలంగాణ -భువనగిరి రూరల్

భేటీ బచావో బేటి పడావో సమన్వయ సమావేశం మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి హాజరై, మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన మిషన్ శక్తి పథకం మహిళా బాధ్యత,మహిళా సాధికరత కోసం పని చేస్తుందనీ, మిషన్ శక్తిలో రెండు విభాగాలు ఉన్నాయని అవి సంబాల్ , సామర్థ్య అని అన్నారు. ఈ సంవత్సరానికి గాను జిల్లాలో బేటి బచావో బేటి పడావో నిర్వహించడానికి 40లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఈ సమావేశంలో డీఈవో నారాయణరెడ్డి , డిప్యూటీ డిఎంహెచ్ఓ ప్రశాంత్, యశోద , వసంత కుమారి , ఏసిపి వెంకట్ రెడ్డి , ఉపాధికల్పన శాఖ నుంచి కమల్ దీప్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి దనుంజనేయులు, జిల్లా పంచాయతీ అధికారి సునంద , బిఆర్‌బి మైనార్టీ శాఖ కోఆర్డినేటర్ చందనేశ్వరి, సఖి సి ఏ లావణ్య, హబ్ సిబ్బంది సుమలత, భార్గవి, సూపర్ వైజర్ యశోద పాల్గొన్నారు.



నేషనల్ సెమినార్‌లో డీసీసీబీచైర్మెన్ మహేందర్ రెడ్డి

ఆలేరుటౌన్:చెన్నయ్ నగరములో ఎన్ఏఎఫ్ఎస్ఓబి ఆధ్వర్యంలో చైర్మెన్, తెలంగాణ రాష్ట్ర సహకార అప్ ఎక్స్ బ్యాంక్ కొండూరు రవీందర్ రావు అధ్యక్షతన జరిగిన నేషనల్ సెమినార్ లో రాబోవు 25 ఏండ్లలో సహకార సంస్థల అభివృద్ధి, రుణ మంజూరి, వాటి సభ్యులకు అందించు సేవలలో వాటి పాత్ర అను విషయంపై సెమినార్ నిర్వహించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి హాజరై సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. నేషనల్ సెమినార్ లో అమృత్ కాల్ అనే పథకం కు ముఖ్య అతిధిగా తమిళనాడు సహకార మంత్రి పెరియా కరుప్పన్ హాజరయ్యారు. ఈ సెమినార్లో డీసీసీబీ సీఈవో కె.మదన్ మోహన్ పాల్గొన్నారు.

ప్రతి పౌరుడూ రాజ్యాంగం చదవాలి

- **గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఉడుత రవీందర్**

నవతెలంగాణ-చౌటుప్పల్



దేశంలోని ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని చదవాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఉడుత రవీందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో పూలే, అంబేద్కర్ జనజాతర సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలోని నరేంద్రమోడి రెండోసారి ప్రభుత్వ పగ్గాలు చేపట్టిన తర్వాత దేశంలో మహిళలపై వేధింపులు, ముస్లిమ్ మైనార్టీల వస్త్రధారణ, గో మాంసం పేరుతో మూక దాడులు పెరిగాయని విమర్శించారు. మనువాద సిద్ధాంతాన్ని అమలుకు ప్రయత్నిస్తూ రాజ్యాంగం తమకు అనుకూలంగా సవరణకు పాల్పడుతున్నారని తెలిపారు. విద్య కాశాయీకరణలో భాగంగా మొగలుల చరిత్ర, డార్విన్ సిద్ధాంత పాఠ్యంశాలను తొలగిస్తున్నారన్నారు. పూలే, అంబేద్కర్ వారసత్వాన్ని కొనసాగింపుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు వృత్తి సామాజిక కార్యకర్తలందరూ రాజ్యాంగ పరిరక్షణకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. కల్లు, గీత కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు రాగీరు కృష్ణయ్య అధ్యక్షత వహించిన ఈ సభలో జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు బండారు నర్సింహా, ప్రధానకార్యదర్శి మద్దెపురం రాజు, సహాయకార్యదర్శి కొండె శ్రీశైలం, చేనేత సంఘం గౌరవ అధ్యక్షులు గోశిక స్వామి, నాయకులు అంతటి అశోక్‌గౌడ్, గుర్రం నర్సింహా, ఎస్‌కె.మదార్, పబ్బతి పుల్లయ్య, భీమనగోని బాలరాజు, ఉష్కాగుల రమేశ్, శ్రీను, బత్తుల లక్ష్మయ్య, మారగోని అశోక్‌గౌడ్, అరిగె బీరప్ప, ఎర్ర ఊషయ్య, మొగుదాల రాములు, శంకరయ్య, శ్రీను పాల్గొన్నారు.

సోషల్ బ్యూటీ స్కీంపై అవగాహన

- **తెలంగాణ స్టేట్ మహిళా వెల్ఫేర్ సొసైటీ**

నవతెలంగాణ - భువనగిరి

స్థానిక అర్బన్ కాలనీ 15 వ వార్డు పద్మశాలి భవనం నందు తెలంగాణ స్టేట్ మహిళా వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో సోషల్ బ్యూటీ స్కీమ్స్ పైన మహిళలకు అవగాహన కల్పించారు. శుక్రవారం 150 మంది మహిళలకు ఈ శ్రమ కార్డుఆభా కార్డులు అర్హులైన వారికి ఇవ్వడానికి వారి సమాచారాన్ని ఎంట్రీ చేసుకున్నారు. వీరికి త్వరలోనే కార్డ్స్ తెచ్చి అందజేస్తామని నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డ్ కౌన్సిలర్ నజియా సుల్తానా జంగయ్య, ఆర్ పి భవాని, రేష్మ డి ఆర్ ఎస్ మహిళా నాయకురాలు, మరియు వెల్ఫేర్ సొసైటీ సభ్యులు తన్వీర్, అస్లాం, హయేషా, హబీబా పాల్గొన్నారు.



బస్ పాస్‌లు పంపిణీ

రాజాపేట:మండల కేంద్రం గ్రామపంచాయతీ ఆవరణలో బీర్ల ఫౌండేషన్ చైర్మెన్ , టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య సహకారంతో వికలాంగులకు ఉచిత డిస్ట్రిక్ట్ , సిటీ ఉచిత బస్ పాసులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేందర్ గౌడ్. సర్పంచ్ ఆడపు ఈశ్వరమ్మ శ్రీశైలం ,కుర్రారం సింగిల్ విండో డైరెక్టర్ , కత్తుల అంజిరెడ్డి, నాయకులు రామ్ జి.నాయక్ ,,నరసింహ నాయక్ ,రవి నాయక్, మేడిశెట్టి సురేష్, నవీన్ కుమార్, సదానందం, రాంగళ్ల అమరేందర్ ,ఆర్టీసీ అధికారులు, సిటీ అధికారి రవీందర్ , డిస్టిక్ అధికారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ఉద్యమాలకు సిద్ధం కండి

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్**

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ప్రజా సమస్యలపై ఉద్యమాలకు సీపీఐ(ఎం) పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రెండు రోజులుగా ఆలేరు పట్టణంలో జరుగుతున్న ఆ పార్టీ రాజకీయ శిక్షణా తరగతులలో శుక్రవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ 9ఏండ్లుగా కేంద్రంలో అధికారం చలాయిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందన్నారు. ఎన్నికలకు ముందు ఎన్నో కల్లబొల్లి కబుర్లు చెప్పిన నరేంద్ర మోడీ, అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్లకు ఏజెంట్గా మారాడన్నారు. స్వాతంత్ర అనంతరం 75 సంవత్సరాల కాలంలో చేయబడ్డ జాతీయ సంపదను గుజరాతి పెట్టుబడిదారులకు ధారా దత్తం చేస్తున్నాడని అన్నారు. ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన నరేంద్ర మోడీ కార్పొరేట్ల పంచన చేరడంతో, ఉన్న ఉద్యోగాలు ఊడిపోయి యువత రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఎస్ అడుగుజాడల్లో నడుస్తున్న కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని నీరుగారిచే విధంగా రాజ్యాంగ లక్ష్యాలను విస్మరించి, మతతత్వరాజ్యం స్థాపన కోసం ముందుకు పోతున్నాద ని పేర్కొన్నారు. భవిష్యత్తులో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కళ్ళు తెరిపించే విధంగా ప్రజలు ముందుకు వచ్చి పోరాటలతో బుద్ధి చెప్తారన్నారు.రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వం రైతులకు ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు 50 వేల రూపాయలు కూడా మాఫీ చేయలేదని ,వెంటనే మిగతా రుణమాఫీ పూర్తి చేయాలని, ప్రతి రైతుకు లక్ష రూపాయలు వచ్చే విధంగా బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికలకు ముందు ఆలేరు ప్రాంత సమస్యలను పరిష్కారం కోసం ఇక్కడి ప్రాంత సాగు తాగు నీటి సమస్యల పరిష్కారం కోసం గంధ మల్ల రిజర్వాయర్ని చేపడతామని హామీ ఇచ్చి ఎనిమిది సంవత్సరాల కాలంలో దాన్ని పూర్తిగా విస్మరించాలని అన్నారు. గంధ మల్ల రిజర్వాయర్ నిర్మాణం చేపట్టాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రిజర్వాయర్ సాధన కోసం ప్రజలను కదిలించి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామన్నారు. ఆలేరు ప్రాంత అభివృద్ధి కోసం ఈ ప్రాంతాన్ని రెవిన్యూగా డివిజన్ గా సీఎం కెసిఆర్ ప్రకటించినట్లుగా స్థానిక ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి, విలేకరుల సమక్షంలో రెవెన్యూ డివిజన్ గా అభివృద్ధి చేసినట్లుగా ప్రకటించారని, ఇది ప్రకటించి మూడు సంవత్సరాలు గడిచినప్పటికీ ఇంకా అమలుకు నోచుకోవడం లేదని,. వెంటనే ఆలేరు రెవెన్యూ డివిజన్ గా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు ఎం ఏఇక్బాల్ , మండల కార్యదర్శి దూప టీ వెంకటేష్, జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ ,సిపిఎం సీనియర్ నాయకులు సూదగాని సత్య రాజయ్య, సిఐటియు మండల కన్వీనర్ మోరిగాడి రమేష్, తాళ్లపల్లి గణేష్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ మొరిగాడి చంద్రశేఖర్, ఘనగాని మల్లేష్ , మ దిగాడి మహేష్, చే న్న రాజేష్ ,ఎలుగల శివ , కాసుల నరేష్ , బొమ్మ కంటి లక్ష్మీనారాయణ, సంఘీ రాజు , పిక్క గణేష్ ,అందె అంజయ్య , చౌడబోయిన సుధాకర్, యాదగిరి, గ్యార అశోక్ , మైలారం రమేష్ ,మధ్యబోయిన ఉప్పలయ్య, బానోతు భద్రమ్మ, కందుల నాగరాజు ,కటకం సుదర్శన్, ఐలి అంజమ్మ , తోక పద్మ ,ఘనగాని కిష్టయ్య, గొడుగు దాసు, కేతావత్ లక్ష్మి పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- **ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి**

నవతెలంగాణ- భూధాన్ పోచంపల్లి



రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి ,వైస్ ఎంపీపీ పాక వెంకటేశం అన్నారు. పోచంపల్లి మండలం కనుముకుల శివారెడ్డి గూడెం ఇంద్రియాల పెద్దగూడెం ఆయా గ్రామాలలో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు, సాగునీరు, ఉచిత విద్యుత్ పెట్టుబడి సాయం అందించడంతో అధిక ధాన్యం ఉత్పత్తితో దేశంలో తెలంగాణ ముందజలో ఉందన్నారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఎకరానికి రూ.10 వేల పెట్టుబడి సాయం కింద అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ కందాల భూపాల్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు .ఎంపీటీసీలు వార్డు సభ్యులు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ



నవతెలంగాణ- భువనగిరి రూరల్

భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జక్క కవిత రాఘవేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్స్ కు అరటి పండ్లు, బ్రెడ్ ప్యాకెట్స్‌ను బీఆర్ఎస్ మండల యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ సిలివేరు మధు, అనాజి పురం గ్రామ శాఖ అధ్యక్షుడు బాత్కా అశోక్ ఆధ్వర్యంలో పేషెంట్స్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సబర్ కార్ వెంకటేష్, ఎలిమినేటి మల్లికార్జును రెడ్డి, మందాడి రాజిరెడ్డి, సుభాష్, సాబనరూ కార్తీక్, జనగాం శీను, గుడిసె రాజశేఖర్, సిలివేరు సదీప్ , సురేష్, రాజులు పాల్గొన్నారు.

పీపుల్స్ మార్చ్ పాదయాత్ర విజయవంతం చేయాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్



సీఎల్పీ నాయకులు బట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఈనెల 30న ఆలేరు నియోజకవర్గం లోనికి ప్రవేశిస్తున్న సందర్భంగా పాదయాత్రను విజయవంతం కోరుతూ మండల కేంద్రంలో శుక్రవారం ఆ పార్టీ కార్యాలయం నియోజకవర్గస్థాయి సమావేశం యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనిల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే ,జడ్పీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్, పీసీసీ ఉపాధ్యక్షురాలు శోభారాణి, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి , బీర్ల ఐలయ్య , రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బి అయోధ్య రెడ్డి, పిసిసి మెంబర్స్ తంగళ్ళపల్లి రవికుమార్ బట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర విజయవంతం చేయాలని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంజీవరెడ్డి ,జిల్లా మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, ఆత్మకూరు, వలిగొండ, యాదగిరిగుట్ట, ఆలేరు మండలాల,ఎంపీపీలు ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, జిల్లాస్థాయి మండల స్థాయి యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ బాధ్యులు పాల్గొన్నారు.

జనారణ్యంలో... జాగీల వీరవిహారం...

- జనం కంటే కుక్కలే ఎక్కువ
- కొత్త వాళ్లు కనిపిస్తే ఇక అంతే సంగతులు
- చీకటైతే బయటికి వెళ్ళలేని పరిస్థితి
- కుక్కల బెడద తగ్గించాడులంటున్న పల్లె జనం

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని పలు గ్రామాలలో కుక్కల బెడద విపరీతంగా పెరిగింది.గుంపులు గుంపులుగా ఎటు చూసినా వీధులలో దర్శనమిస్తూ వీరవిహారం చేస్తున్నాయి. ప్రతి గ్రామాలలో జనం కంటే ఎక్కువ కుక్కలే కనిపిస్తున్నాయి. తలుపులు తీస్తే క్షణాల్లో ఇండ్లలోకి సైతం చొరబడి ఆహార పదార్థాలను ఆరగిస్తున్నాయి. వీధి కుక్కల మూలంగా నిత్యం ఇంటి గేట్లను మూసివేసే పరిస్థితి ఏర్పడింది. ఇంటిని వదిలి చిన్నపిల్లలు, వృద్ధులు బయటికి వెళ్లలేని పరిస్థితి నెలకొంటున్నది. నిత్యం పలు గ్రామాలలో కుక్కల దాడిలో గాయపడి ఆసుపత్రుల పాలవుతున్న జనం కోకొల్లలు. చిన్నపిల్లలను బయటకి పంపించాలంటే తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురవుతున్నారు.ఇంత జరుగుతున్నా కూడా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తూ ప్రజల సమస్యలు పట్టించుకోవడంలేదని, ప్రభుత్వం తక్షణమే చొరవ తీసుకొని వీదికుక్కల నివారణ చర్యలు చేపట్టాలని పలు గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు.



కొత్తవాళ్లు కనిపిస్తే అంతే సంగతులు

వీధులలోకి కొత్తవాళ్లు కనిపిస్తే సరి వెంటపడి మరి తరుముతున్నాయని తద్వారా గ్రామాలలోకి చుట్టాలు, పక్కాలు, పలు వ్యాపారాలు చేసేవాళ్ళు వీధులలోకి రావడానికి భయపడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒకవేళ వచ్చిన మొదట కుక్కలు ఉన్నాయా లేవా అని తెలుసుకోని రావాల్సిన పరిస్థితి నెలకొన్నదని అంటున్నారు.

వాహనాల వెంట కిలోమీటర్ల మేర పరుగు

రోడ్లపై వెళ్లే వాహనదారులను సైతం వీధి కుక్కలు వదలటం లేదు.రోడ్ల పైన పదుల సంఖ్యలో కుక్కలు కాపు కాసి మరి వాహనాలు వచ్చినప్పుడు వాహనాల వెంట కొన్ని కిలోమీటర్ల మేర పరుగులు తీసి వాహనదారులకు భయాందోళనకు గురి చేస్తున్నాయి. కొన్ని సందర్భాలలో కుక్కల నుండి తప్పించుకునే క్రమంలో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చీకటైతే బయటికి వెళ్లలేని పరిస్థితి

వీధి కుక్కల మూలంగా పలు గ్రామాలలో ప్రజలు చీకట్లో బయటికి వెళ్ళలేని పరిస్థితి నెలకొన్నదని, వీధులలో వెళుతున్న క్రమంలో ఎటు నుంచి కుక్కలు వస్తాయోనని భయం గుప్పట్లో అడుగులు వేయవలసి వస్తుందని ప్రజలను పేర్కొంటున్నారు. సాధారణంగానే గ్రామాలలో రాత్రి 10 దాటితే వీధులలో నిర్మానుష్య వాతావరణం సంతరించుకుంటుందని, అలాంటి సందర్భాల్లో కుక్కలు వాటి ఇష్టానుసారంగా విచ్చలవిడిగా వీధులలో సంచరిస్తూ జనానికి భయాందోళన కలిగిస్తున్నాయి. రాత్రులలో కుక్కల శబ్దాల కారణంగా ప్రజల నిద్రకు అంతరాయం కలుగుతుందని పేర్కొంటున్నారు.

చీకట్లో బయటికి వెళ్లలేని పరిస్థితి

ఏర్పుల వెంకన్న (లెంకలపల్లి)



వీధి కుక్కల మూలంగా చీకటైతే బయటికి వెళ్లలేని పరిస్థితి నెలకొన్నది. గుంపులు గుంపులుగా రోడ్లపై నిలబడి జనానికి భయాందోళన కలిగిస్తున్నాయి. చిన్నపిల్లలను బయటికి పంపించలేని పరిస్థితి ఉన్నది.

ప్రభుత్వం తగు నివారణ చర్యలు చేపట్టాలి

బచ్చుల పర్వతాలు (యరగండ్లపల్లి)



కుక్కల నివారణకు ప్రభుత్వం తగు నివారణ చర్యలు చేపట్టాలి. రోడ్ల పైన చిన్న పిల్లల్ని పంపించాలంటే ఆందోళనకరంగా ఉన్నది. ఇండ్లలోకి సైతం కుక్కలు విచ్చలవిడిగా వస్తున్నాయి. కొత్త వాళ్లు వీధులలోకి రాలేని పరిస్థితి నెలకొన్నది.

నివారణ చర్యలు చేపడతాం

జే. వెంకటేశ్వరరావు (ఎంపీడీవో మర్రిగూడ)



సంబంధిత కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేసి స్టెరిలైజేషన్ ద్వారా త్వరలోనే కుక్కల నివారణ చర్యలు చేపడతాం.

జేపీఎస్‌ల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-దామరచర్ల



తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దామరచర్ల మండల కేంద్రంలో జేపీఎస్, ఓపీఎస్ లు చేస్తున్న నిరవధిక సమ్మెకు శుక్రవారం సిపిఐ సంపూర్ణ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో జూనియర్ గ్రామపంచాయతీ కార్యదర్శిలు నాలుగు సంవత్సరాల నుండి 9 వేల మంది పైచిలుకు విధి నిర్వహణలో ఉన్నారని చెప్పారు. వారి జీతాలు పెంచడం తోపాటు పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి డి.లింగానాయక్, దామచర్ల జూనియర్ పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షులు పూసపాటి నరేష్, ఉపాధ్యక్షులు రమేష్, కార్యదర్శు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



నాంపల్లి : జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా నాలుగేళ్ల ఉద్యోగ కాలాన్ని పూర్తి చేసుకున్న తమను రెగ్యులరైజ్ చేయాలని నాంపల్లి మండల కేంద్రంలో శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ముందు జెపిఎస్ లు విధులను బహిష్కరించి సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా జేపీఎస్ ల మండల అధ్యక్షుడు సయ్యద్ బాబా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జేపీఎస్ లు పెరుమాండ్ల అజయ్ కుమార్, సంధ్య, నజీరా, కిరణ్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ... చిట్యాల మండల ఎంపీడీవో కార్యాలయంలో శాంతియుత నిరవధిక సమ్మెను శుక్రవారం ప్రారంభించారు. శుక్రవారం నుండి రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సమ్మెను ప్రారంభించడం జరిగిందని తెలిపారు.

కొనసాగుతున్న వీఓఏల సమ్మె

నవతెలంగాణ-చండూర్



వీఓఏల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సమ్మె గురువారం 12వ రోజు చేరుకుంది. నిరసనలో భాగంగా నోట్లో ఆకులు పెట్టుకొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు పి.యాదగిరి, మానుక ఆహల్య పెండ్యాల లలిత,మిట్టపల్లి అరుణ, లెంకల రాణి, బోయపల్లి అమృత, దొంతగాని శశికళ, జక్కలి యాదమ్మ, ఇడెం పుష్ప కుమారి, మాదగోని అరుణ, పాల్వాయి లక్ష్మి, సుగుణ, తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి :నాంపల్లి మండలంలో వీవోఏల 12వ రోజు సమ్మెలో భాగంగా శుక్రవారం ఆకులు తింటూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్ము బిక్షం, నాయకులు వివోఏల సమ్మెకు మద్దతు పలికి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పానుగంటి వెంకటయ్య, గాదెపాక. వేలాద్రి, వివోఏ ల మండల అధ్యక్షురాలు ఎస్ కే సైదాబేగం, రోజారాణి, బిక్షపమ్మ, వసుమతి, భవాని, రజిత, సత్యం చంద్రకళ, కళమ్మ, పరహాన, అలివేలు, లక్ష్మమ్మ, దీప, యాదమ్మ, మమత, రామలింగమ్మ , తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాలు విరాళం

నవతెలంగాణ-దేవరకొండ



దేవరకొండ పట్టణానికి చెందిన దళిత బహుజన సామాజిక వేత్త అంబేద్కరీయులు, దళిత బహుజన మేధావి, ఉపాధ్యాయులు పంది శ్రీరాములు రూ.10 వేలు విలువ గల 100 పుస్తకాలను డాక్టర్ బీఆర్.అంబేద్కర్ గ్రంథాలయ చైర్మెన్ పొట్ట చెన్నయ్యకు శుక్రవారం ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు శ్రీరాములు మాట్లాడారు. గ్రంథలయాలకు తోడ్పాటును అందించినందుకుగాను గ్రంథాలయ చైర్మెను శ్రీరాములును అభినందించారు. గ్రంథాలయ చైర్మెన్ మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు విద్యనందిస్తున్న గ్రంథాలయాలకు ప్రజలు, విద్యావంతులైన మేధావులు ముందుకు వచ్చి సహకారలందించాలని కోరారు.

ఆకాశవాణి ఎఫ్ఎం ట్రాన్స్‌మీటర్ ప్రారంభం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం అధ్వర్యంలో ఆకాశవాణి ఎఫ్ఎం ట్రాన్స్‌మీటర్‌ను శుక్రవారం నల్లగొండ ఇండస్ట్రియల్ పార్కులో ఘనంగా ప్రారంభించారు. ఢిల్లీ నుంచి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతులమీదుగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్‌గా శుక్రవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఖుష్బుగుప్తా మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు నాణ్యమైన, సరైన సమాచారం, ప్రసారాలు అందించే ఆకాశవాణి ద్వారా నల్లగొండలో ఎఫ్ఎం రేడియో స్టేషన్ ప్రారంభించడం సంతోషకరమన్నారు. నేటి నుండి పట్టణానికి 20 కిలోమీటర్ల పరిధిలో ఎఫ్ఎం సేవలు అందరికీ అందనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా రేడియో తెలంగాణ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఇంజనీరింగ్(డిడిజిఈ) నరేంద్ర కుమారి, డిప్యూటీ డైరెక్టర్ మూర్తి, ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి మారయ్యకు నివాళ్లు

నవతెలంగాణ-చండూరు

మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ మండలంలోని కొండాపురం గ్రామవాసి కొత్తపల్లి నర్సింహా తండ్రి కొత్తపల్లి మారయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం, ఎంపీటీసీ పల్లె వెంకన్న, సర్పంచ్ సాపిడి రాములు, ఐతరాజు మల్లేష్, పార్టీ నేతలు పాల్గొన్నారు.

వాడవాడల మేడే వారోత్సవాలు నిర్వహించాలి

నవతెలంగాణ-గరిడేపల్లి

చికాగోనగర అమర వీరుల స్ఫూర్తితో మోదీ కార్మిక వ్యతిరేక విధానాలపై వాడవాడలా మేడే వారోత్సవాలు ఘనంగా నిర్ణయించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి షేక్ యాకూబ్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.



మేడే వారోత్సవాలలో జెండాలు ఎగుర వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులను మోసం చెసే సంఘాల పట్ల కార్మికులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వాడవాడనా మేడే సందర్భంగా వారం రోజుల పాటు ఆట, పాట, కవి సమ్మేళనలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్మల సైదయ్య, షేక్ వలి, దోసపాటి బిక్షం యానాల సోమయ్య, అంబటి బిక్షం, జుట్టుకొండ వెంకటేశ్వర్లు, పటాన్ మెహబూబ్ ఆలి, మట్టయ్య, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.



జేపీఎస్‌లను రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ-పెన్ పహాడ్

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషన్ పీరియడ్ నాలుగు సంవత్సరాలు పూర్తయినప్పటికీ సర్వీస్ రెగ్యులర్ చేయకపోవడంతో ఆ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరసనగా శుక్రవారం మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ ముందు శాంతియుత నిరవదిక సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులకు సీఐటీయూ తరపున ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో పాల్గొన్న మండల జూనియర్ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు రమేష్, ఉపాధ్యక్షులు దివ్య భారతి, ప్రధాన కార్యదర్శి సతీష్, సభ్యులు సోమయ్య, సంజయ్, శివ, రాజేష్, కార్యదర్శులు అందరూ పాల్గొన్నారు.

కోదాడరూరల్ : నాలుగు సంవత్సరాల ప్రొహిబిషన్ పిరియడ్ పూర్తయిన సందర్భంగా తమ సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు శుక్రవారం శాంతియుత నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల సంఘ మండల అధ్యక్షులు వెంకట్ నారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, బాలరాజు, ఉపేందర్, అభి, వీరబాబు, సైదులు, నాగలక్ష్మి, ఫాతిమా, కవిత, జీవిత, స్వాతీ కావ్య మొదలైన వారు పాల్గొన్నారు.

ఆకాశవాణి ట్రాన్స్ మీటర్ ప్రారంభం

నవతెలంగాణ-దేవరకొండ

దేశవ్యాప్తంగా 91 ఆకాశవాణి ట్రాన్స్ మీటర్ల ప్రారంభంలో భాగంగా శుక్రవారం దేవరకొండ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఆకాశవాణి ఎఫ్ఎం, ట్రాన్స్ మీటర్ ప్రారంభించారు. వర్చువల్ విధానంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించనున్న సందర్భంగా దేవరకొండలో ప్రారంభించారు. ఒక్కో ట్రాన్స్ మీటర్ 20 కిలోమీటర్ల పరిధి వరకు ప్రసారాలు చేయనున్నాయి. ఆకాశవాణి ఎఫ్ఎం సేవల్ని మరింత విస్తరించడానికి దోహదం చేస్తాయని ఆర్డిఓ గోపి రామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎం. నాగేశ్వరరావు, కమిషనర్ వెంకటయ్య, సిఐలు శ్రీనివాసు, పరుశరాములు, డీఏఓ తదితరులు పాల్గొన్నారు.

కేతెపల్లిలో వీఓఏల బిక్షాటన

నవతెలంగాణ-కేతెపల్లి

వీఓఏలకు గౌరవ వేతనం రూ 26000 ఇవ్వాలని కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం 12వ రోజు కు చేరింది. ఈ సందర్భంగా కేతెపల్లిలో వీఓఏలు భిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీఓఏల మండల అధ్యక్షులు తండు సుమీల, కార్యదర్శి ఏడాకుల సంధ్య, కార్యదర్శి కాడింగు వీరభద్రయ్య, కమిటీ సభ్యులు వాణి, రాణి, మరియా, రోజా, భాగ్యలక్ష్మి, ముసం, శీను పాల్గొన్నారు.



లారీలు రాకపోవడంతో నిలిచిన ధాన్యం కొనుగోలు

అకాల వర్షాల పట్ల రైతుల ఆందోళన

కొనుగోలు కేంద్రం వైపు చూడని అధికారులు

నవతెలంగాణ-నాంపల్లి

రైతులు అహర్నిశలు కష్టపడి పంట పండించడం ఒక ఎత్తు అయితే ఆ పంటను అమ్ముకొని సొమ్ము చేసుకోవడం నేడు రైతుకు తలకు మించిన భారంగా మారింది. గతంలో రైతులు పండించిన పంటను అమ్ముకోవడానికి నానా తంటాలు పడి దళారులకు అమ్మి నష్టపోయేవారు. రైతులు నష్టపోకూడదు అనే ఉద్దేశంతో నేడు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, మద్దతు ధరను ప్రకటించి కొనుగోలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపంతో పండించిన పంటను అమ్మడానికి రైతుకు పండించిన దానికంటే అమ్ముకోవడమే నేడు రైతుకు చాలా కష్టంగా మారింది. ఈనెల 17వ తేదీన నాంపల్లి మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రారంభించారు. నాటి నుండి ధాన్యం కొనుగోలు విషయంలో రెండు రోజులు హమాలీ రేట్ల విషయంలో, మరో రెండు రోజులు వడ్లలో తాలు శాతం ఎక్కువగా ఉన్నదని, లారీలు దిగుమతి కావడం లేదని రకరకాల కారణాలతో కొనుగోలు నిలిచిపోయాయి. పిఎసిఎస్ చైర్మెన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, తహసిల్దార్ అంబటి ఆంజనేయులు జిల్లా అధికారులతో మాట్లాడి సమస్యను కొంతవరకు పరిష్కరించినప్పటికీ కొత్తగా ప్రస్తుతం లారీల కొరత సమస్యతో గురువారం మధ్యాహ్నం నుండి ధాన్యం కొనుగోలు ప్రక్రియను అధికారులు నిలిపివేశారు. ఇప్పటికే నాలుగు రోజుల క్రితం నాలుగువేల బస్తాల వరకు ధాన్యం తూకం వేసి ఎగుమతికి సిద్ధం చేసి ఉంచారు. తేమశాతం సరిచూసినా ధాన్యం 77 మంది రైతులది తూకం వేయడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ లారీలు రావడం లేదు అనే కారణంతో తూకం వేయకుండా కొనుగోలును నిలుపువేసినట్లు రైతులు తెలియజేస్తున్నారు. అసలే అకాల వర్షాలతో, రాళ్ల వానతో ఇప్పటికే వరి పంట నష్టపోయి ఉన్న రైతులకు దాన్యం అమ్ముకునే విషయంలో ఇలాంటి సంఘటనలు ఎదురు కావడంతో వర్షం పడితే ఉన్న దాన్యం తడిసిపోయే ప్రమాదం ఉన్నదని రైతులు ఆందోళన చెందుతున్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి ధాన్యాన్ని ఎగుమతి చేయడానికి కాంట్రాక్టు దక్కించుకున్న లారీ కాంట్రాక్టర్ మరొకరికి సబ్ కాంట్రాక్టు ఇచ్చి ఇద్దరిలో ఎవరూ లారీలను పంపించకుండా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని, మీ ఇష్టం వచ్చిన వారికి ఫిర్యాదు చేసుకోండి అని అంటున్నారని పిఎసిఎస్ అధికారులు తెలియజేస్తున్నారు. వ్యవసాయ అధికారులు మాత్రం ఉదయం వచ్చి తేమశాతం పరీక్షించి వెళ్తారని, ధాన్యాన్ని ఎగుమతి చేయాల్సిన సివిల్ సప్లై అధికారులు మాత్రం కొనుగోలు కేంద్రం వైపు కన్నెత్తి కూడా ఎవరూ చూడడం లేదని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం పిఎసిఎస్ చైర్మెన్ గట్టుపల్లి నర్సిరెడ్డి సందర్శించి ధాన్యం ఎగుమతికి లారీలను పంపించాలని, గన్ని బ్యాగుల అవసరం ఉన్నదని జిల్లా అధికారులతో మాట్లాడినప్పటికీ ఎటువంటి ఫలితం లేకపోవడంతో శుక్రవారం కూడా ధాన్యం తూకం వేయలేదు. తేమశాతం సరిపోయిన రైతులు, ధాన్యం తూకం వేయించుకున్న రైతులు, తూకం వేయించుకోవాల్సిన రైతులు ఎటూ పాలు పోక మార్కెట్లో దిక్కు తోచని పరిస్థితిలో ఉన్నారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి లారీలను పంపించి తమ ధాన్యాన్ని ఎగుమతి చేయాలని, ధాన్యం నిలువలను తూకం వేసి కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని పలువురు రైతులు వేడుకుంటున్నారు..

దళిత బంధు పథకంలో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ- తుంగతుర్తి



దళిత బంధు పథకంలో ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడ్డారని ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా అంగీకరించినందున,ఆ ఎమ్మెల్యేలపై డిస్క్వాలిఫై చేసి,వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా డిమాండ్ చేశారు.శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దళితుల సొమ్ము దళారుల పాలవుతుంటే సీఎం కేసీఆర్ హెచ్చరికలకే పరిమితం అయ్యారన్నారు. తన పాలనలో అవినీతికి తావులేదని ప్రగల్బాలు పలికే ముఖ్యమంత్రి తన ఎమ్మెల్యేలపై ఏంచర్య తీసుకుంటారో చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కత్తుల నరేష్ పాల్గొన్నారు.

'మండలంలో అంగడి సరుకైన దళిత బంధు'


నవతెలంగాణ- తిరుమలగిరి

దళిత బంధుపథకం అమలులో తిరుమలగిరిమండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ప్రకటించి 2500 మంది లబ్దిదారులను సుమారుగా ఎంపిక చేసి అమలులో మధ్య దళారులు ప్రవేశించి లబ్ధిదారులకి 5 లక్షల నుండి ఏడు లక్షల రూపాయల వరకే అప్పగించారని బీజేపీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య ఆరోపించారు. శుక్రవారం తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దళితులు ఉద్ధరింప చేస్తానని ప్రకటించిన దళిత బంధు తిరుమలగిరి మండలంలో అంగడి సరుకు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో సుమారుగా 100 కోట్ల రూపాయలు దళారుల చేతుల పాలైందని ఇదంతా అధికార పార్టీ నాయకుల కనుసన్నులలో జరిగిందని ఆరోపించారు. ఈ విషయమై రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారుల బంధం ప్రత్యక్ష విచారణ జరిపించి నిందితులపై చర్యలు తీసుకొని కేసు నమోదు చేసి అక్రమంగా దోచుకున్న సొమ్ము రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షులు, వేల్పుల బంగారు స్వామి, బిజెపి నాయకులు కొండ సోమయ్య, వంగరి సోమన్న, మూల వీరన్న, భూతం రవి, వెంకన్న, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కంకణాల

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవుర మండల కేంద్రంలోని ఐకేపీ ధాన్యం సెంటర్‌ను శుక్రవారం బీజేపీ జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు ఆరుగాలలు కష్టపడి పండించిన పంటను ఐకేపీ సెంటర్‌లో పోసి 40 రోజులు అయితున్న ఇంకా కాంట వేయకుండ ఉండడం అమానుశమన్నారు.



కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు, వసతలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజశేఖర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సుంకిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా యువ మోర్చా అధ్యక్షులు ఐతరాజు సిద్దు, నల్లగొండ జిల్లా మీడియా కన్వీనర్ పాలకూర రవి, మండల అధ్యక్షులు ఏరుకొండ నరసింహ, ఎస్టి మోర్చా కన్వీనర్ శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



మేడేను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కోదాడరూరల్


ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే ను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు కార్మికులకు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలో అన్ని రంగాల కార్మికుల సమావేశాలు నిర్వహించి మాట్లాడారు. 1886లో అమెరికాలోని చికాగో నగరంలో కార్మిక వర్గం చిందించిన రక్తంలో ఎరుపెక్కిన అరుణ పతాకం నింగికి ఎగిసిందని నాటినుండి నేటి వరకు 137 సంవత్సరాలుగా సకల ప్రపంచ కార్మిక వర్గం తమ హక్కుల సాధనకు పోరాటం చేస్తుందన్నారు. మే ఒకటో తేదీన సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగే మేడే బస్టాండ్ సెంటర్ నుండి సీఐటీయూ కార్యాలయం వరకు జరుగు ర్యాలీలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో మన్యం లింగయ్య, రాములు, శ్రీను, కొండయ్య, సైదులు, వెంకన్న, నరసింహారావు, రాంపురం, రామకృష్ణ, రాంబ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి : మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ అన్నారు. అమీనాబాద్ గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాలు కర్షక సంఘాలు యూనియన్ సంఘాలు పాల్గొనేలా చేయాలని కోరారు. ఈ సమావేశంలో జుట్టుకొండ వీరయ్య ,సాదే కోటేశ్వరరావు, గోపతి బిక్షమయ్య ,షేక్ కబీర్దాస్ ,కే వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆడపిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

సీడీపీఓ గంధం పద్మావతి

నవతెలంగాణ-పెద్దవూర



ఆడపిల్లల పెంపకంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అనుముల ప్రాజెక్టు మహిళా శిశుసంక్షేమ శాఖ అధికారి గంధం పద్మావతి సూచించారు. శుక్రవారం పెద్దవూర మండలం సాగర్ పైలాన్ లోని అంగనివాడి కేంద్రం-03లో చలకుర్తి సెక్టార్ అంగనివాడి టీచర్లకు స్వరక్షాడే పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శిశుంసంక్షేమ అధికారి మాట్లాడారు. స్వరక్ష డే ఆకృతిలో మానవహారంగా బాలికలు కూర్చోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ సువర్ణ, సూపర్ వైజర్ గౌసియా బేగం, అంగనివాడి టీచర్లు నారాయణమ్మ, పద్మ, అంజమ్మ, రమణ, శారద, ఉమ, పార్వతి, బుచ్చమ్మ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



రైతులను ఆదుకోవాలని కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

అకాల వర్షాలతో ఆగమైన రైతులను ఆదుకోవాలని కోరుతూ టీడీపీ ఆధ్వర్యంలో శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మన్నే సంజీవరావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, వర్షానికి తాడిసిన ధాన్యాన్ని కూడా ఏ గ్రేడ్ కింద కొనుగోలు చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో భువనగిరి మండల అధ్యక్షులు ఎర్రబోయిన రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఏనా బోయిన కనకేష్, జిల్లా నాయకులు రేగు బీరప్ప, ఎలిమినేటి సుధాకర్ రెడ్డి, వలిగొండ మండల అధ్యక్షులు నవీన్ కుమార్, పోచంపల్లి మండల అధ్యక్షులు నరసింహ, జంగారెడ్డి, మాజీ కౌన్సిలర్ రత్నపురం నరసింహపాల్గొన్నారు.

1వ తేదీ నుంచి 31 వరకు ఉచిత వేసవి శిక్షణ

నవ తెలంగాణ- భువనగిరి రూరల్

మే ఒకటవ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు జిల్లాలో ఉచిత వేసవి శిక్షణ శిబిరములు మే 1వ తేదీ నుండి మే 31వ తేదీ వరకు, జిల్లాలోని 10 గ్రామీణ ప్రాంతాలలో, 6 అర్బన్ ప్రాంతాలలో 14 ఏండ్ల లోపు పిల్లలకు ఉదయం, సాయంత్రం వేళల్లో వివిధ క్రీడలు నిర్వహించనున్నట్లు జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు. జిల్లాలో నిర్వహించబోయే ఉచిత వేసేవి శిక్షణ శిబిరములను , క్రాఫ్ట్ , పెయింటింగ్ శిక్షణ తరగతులను ఉపయోగించుకోవాలని కోరారు. శిక్షణ నిర్వహించబోయే కోచులకు అనుమతి పత్రాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి కే ధనంజనేయులు, టైక్వాండో అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ గుర్రం కృష్ణ, పిఈటి పూల నాగయ్య, యాట సందీప్, గూడూరు శ్రీనివాస్, ఐలయ్య , ఆంజనేయులు, నరేష్, నరసింహ, కొండేటి శ్రీకాంత్, మల్లేష్ గౌడ్, సైదులు కుమార్, భరత్, నవభారత్ యోజన సంఘం అధ్యక్షుడు సరగడ కరున్, ఆఫీస్ సిబ్బంది సిలువేరు సైదులు, జి మురళి , జయ పాల్గొన్నారు.

జేపీఎస్‌లను రెగ్యులర్‌చేయాలి

నవతెలంగాణ-వలిగొండ



నాలుగు సంవత్సరాల ప్రొహిబిషనరీ కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జూనియర్ అవుట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి నరేందర్ మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ఫోర్త్ గ్రేడ్ గుర్తించాలని సీనియర్ అసిస్టెంట్ పే స్కేల్ కల్పించి జేపీఎస్ లుగా గుర్తించి రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో హుస్సేన్ శివ నవనీత సురేష్ రెడ్డి జలంధర్ రెడ్డి శ్రీనివాస్ మురళి స్వప్న స్వరూప శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నిరవధిక సమ్మెను చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షుడు ఎండి. ఇస్మాయిల్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ మెంబర్ కంచు గట్ల కృష్ణ, భాగ్యలక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి మార్తా నరేష్, పంచాయతీ కార్యదర్శులు,చంద్రశేఖర్, శ్రీశైలం, నరేష్, వెంకటేష్, వెంకన్నశైలజ , గిరి,అనిత తరులు పాల్గొన్నారు.

గుండాల: ప్రభుత్వం ప్రకటించిన విధంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు,ఔట్సోర్సింగ్ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలంటూ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు పంచాయతీ కార్యదర్శులు శాంతియుత నిరవధిక సమ్మెను శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రోబేషనరీ నాలుగు సంవత్సరాల గడువును సర్వీస్ కాలంగా గుర్తించి ల్ రెగ్యులర్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస చారి,రాజు, ప్రియాంక,బాలలక్ష్మి,విజయ,సరిత,రామ్ నాయక్,సైదులు,రమేష్, నూరోద్దీన్,మధు,మౌనిక,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్: జూనియన్ పంచాయతీ కార్మికులను రెగ్యులర్‌చేయాలని కోరుతూ శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేపట్టారు. ప్రభుత్వం జేపీఎస్ లతో పాటు రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ సమ్మె నిర్వహిస్తున్నామని తెలిపారు .సమ్మె నిర్వహించిన వారిలో పంచాయతీ కార్యదర్శు లు మహేందర్ ,మల్లేష్, రాహుల్ రెడ్డి ,తిరుమల చారి, శ్రీలత ,మీనాబాయ్, ఇందిరా, స్వప్న ,కనకరాజు, సర్వర్ నాయక్, రామకృష్ణ ,శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేడేను ఘనంగా నిర్వహించాలి



నవతెలంగాణ-చౌటుప్పల్

137వ మేడే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఎఐటీయుసీ జాతీయ కార్యదర్శి ఉజ్జిని రత్నాకర్‌రావు, రాష్ట్రకార్యదర్శి బాలరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణకేంద్రంలోని సివిల్ సప్లయ్ హమాలీ గోదాంలో మేడే కరపత్రాలను వారు ఆవిష్కరించి మాట్లాడారు. లేబర్ కోడ్లు రద్దు చేసి, 44 కార్మిక చట్టాలను అమలుతోపాటు 8 గంటల పని విధానాన్ని అమలుచేయాలన్నారు. హమాలీ, ఆటో, ట్రాన్స్ పోర్టు కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని తేవాలన్నారు. గ్యాస్, డీజిల్, పెట్రోల్, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు టంగుటూరి రాములు, ఎస్ఎ.రహమాన్, రామలింగం, బద్దుల సుధాకర్, వెంకటయ్య, లింగస్వామి, ఈశ్వర్, శంకరయ్య, శ్రీకాంత్, శంకర్, యాదయ్య, అబ్బాస్, నరేశ్, సైదులు, మహేశ్, సంజీవ పాల్గొన్నారు.

భువనగిరి: మేడే వారోత్సవాలని ప్రతి కార్మికుడు పనిచేసే చోట జండాలు ఎగరవేరాలని సిఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ విజ్ఞప్తి చేశారుగురువారం పట్టణంలోని మున్సిపల్ కార్మికులతో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులపై 12 గంటలకు చేయాలని 44 ఉన్న చట్టాలని పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నాలుగు కోడలుతీసుకొచ్చింద న్నారు. కార్మికులపై అఏకమై కేంద్ర ప్రభుత్వం పోరాటాల సిద్ధం కావాలని మాయ కృష్ణ పిలుపు నీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు ఉదరి రామచంద్ర, శంకరయ్య,



యాదమ్మ లక్ష్మమ్మ, లావణ్య, లక్ష్మి పాల్గొన్నారు.

చారిత్మాత్మకమైన మేడే వారోత్సవాలను, మే ఒకటి నుండి ఏడు రోజుల పాటు మండలం లోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించాలని సీపీఐ(ఎం) మోత్కూర్‌మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు పిలుపు నిచ్చారు. గురువారం రోజున సీపీఎం పార్టీ పాలడుగు గ్రామ శాఖ సమావేశం చింతకింది సోమరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న, ఎనమిది గంటల పనివిదానంతో పాటు, వారి హక్కులను హరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను గ్రామాల, పట్టణలలోని కార్మికులలోకి, ప్రజలల్లోకి, విస్తృతంగా తీసుకెళ్లాలని, పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కొంపల్లి ముత్తమ్మ, గ్రామ శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సహాయ కార్యదర్శి చితకింది సోమరాజు, కొంపల్లి గంగయ్య, వడ్డేపల్లి లక్ష్మణ్, సైదులు, తదితరులు పాల్గొన్నారు

ఆలేరురూరల్ : ప్రపంచ కార్మిక వర్గ పోరాట దినం మేడేను జయప్రదం చేయాలని ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి ఉరాడి రామచంద్ర అన్నారు. శుక్రవారం మండలంలోని ఇక్కుర్తి గ్రామంలో ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో మేడే పోస్టర్ ను ఆవిష్కరించి ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చీర బోయిన రాజయ్య, జిల్లా నాయకులు నమిల స్వామి, ఓరుగంటి మైసయ్య, బా నర్సయ్య, మల్కయ్య, ఉపేందర్, లక్ష్మి ,బుచ్చమ్మ స్వరూప ,ప్రమీల, సబిత, భారతమ్మ లక్ష్మి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి వరి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

నవతెలంగాణ-బొమ్మలరామారం



వరి గింజను ప్రభుత్వం కొనుగోచేస్తుందని రైతులు ఆధైర్యంపడవద్దని పీఏసీఎస్‌చైర్మెన్ గూదే బాల్ నరసయ్య అన్నారు. మండలంలోని ఐకెపి కేంద్రాలు మర్యాల,చౌదర్ పల్లి, మేడిపల్లి, పిల్లిగుండ్లతండా, మైలారం, నాగినేనిపల్లి, గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా బాల్ నరసయ్య మాట్లాడుతూ..ప్రతి వడ్ల కేంద్రంలో రైతులు వడ్లలను కొనుగోలు చేయాలని వారం రోజులు డబ్బులు అకౌంట్లో పడతాయని అన్నారు. అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు.రైతులు ధాన్యం తడిసిందని అధైర్యపడొద్దన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధీర్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, వైస్ చైర్మన్ కొండల్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు దామోదర్ గౌడ్, ఆనంద్ చారి, గోవింద్ గౌడ్,గణేష్,బీరప్ప కవితరామకృష్ణారెడ్డి, డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, ఉపేందర్ ముదిరాజ్, రాజు, సాయికుమార్, సీఈవో జయేందర్,పలువురు నాయకులు రైతులు, పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవ తెలంగాణ : అడ్డగుడూర్

మండల పరిధిలోని లక్ష్మీదేవి కాల్వ గ్రామంలో శుక్రవారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం పిఏసిఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ కన్నెబోయిన గంగరాజు, ఎంపిటిసి చిగుళ్ల ఉపేంద్ర రమేష్, వార్డు సభ్యులు నీలగిరి నాగమణి శ్రీనివాస్, చెరుకు మధు ,మారోజు మల్లయ్య, కంచనపల్లి గీతారాణి శ్రీనివాసచారి ,మాజీ ఉపసర్పంచ్ లు వల్లంభట్ల రవిందర్ రావు ,చిగుళ్ల వీరయ్య, కొలుగూరి రాములు ,మాజీ ఎంపిటిసి బొమ్మగాని అంజమ్మ లక్ష్మయ్య,సిఈఓ వెంకటేశ్వర్లు ,రైతులు, హమాలీలు, తదితరులు పాల్గొన్నారు.

మత్స్యశాఖ సొసైటీకి స్కిల్ టెస్ట్ నిర్వహణ



ఆలేరు టౌన్ : ఆలేరు పట్టణంలోని సాయి గూడెం లో నూతన మత్స్యశాఖ సొసైటీని ఏర్పాటు చేసుకునేం దుకు శుక్రవారం స్కిల్ టెస్ట్‌ను జిల్లా మత్స్యశాఖ అధికారి రాజారాం , రవి నాయక్, నర్సింహారావు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కొలుపుల హరినాథ్ , యాదాద్రి జిల్లా ముదిరాజ్ మహాసభ మహిళా అధ్యక్షురాలు బోయిన ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ -ఆలేరురూరల్

మండలంలోని రాఘవపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం సెకండ్ విడత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం గ్రామ సర్పంచ్ బక్క రాంప్రసాద్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పరిధి పద్మ ,నోడల్ ఆఫీసర్ పెద్ద లక్ష్మి, పల్లె దవాఖాన డాక్టర్ లు సుప్రియ జయలీల బి ఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కరిక మల్లేష్ నాయకులు సంతోష్, రాజు, మల్లేష్ ,పాండు, రాజు, ఏఎన్ఎం రత్న బాయ్ ,ఆశ వర్కర్ ప్రమీల, అరుణ, మధు ,కళ్యాణి ,రాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రైతులకు ఇబ్బందుల్లేకుండా కొనుగోలు

నవతెలంగాణ -ఆలేరు రూరల్ .

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందని పీఏసీఎస్ చైర్మెన్ మొగలగాని మల్లేశం అన్నారు .శుక్రవారం మండలంలోని రాఘవపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఏ గ్రేడ్ ధాన్యం తీసుకువచ్చి 2060 రూపాయలు మద్దతు ధర పొందాలన్నారు . కార్యక్రమంలో సర్పంచ్ బక్క రాంప్రసాద్ ,ఎంపీటీసీ ఆరే ప్రశాంత్, ఉప సర్పంచ్ పరిధి పద్మ, పిఏసిఎస్ వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ ,డైరెక్టర్ గవ్వల నరసింహులు, గ్రామ శాఖ అధ్యక్షులు కరిక మల్లేశం ,వార్డు సభ్యులు మధ్యల నరేష్ ,రైతులు రాజు ,సాయి, పాండు ,మల్లేష్ ,రాజు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు..

నిరుద్యోగ నిరసనకు తరలిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-పెద్దవూర


నకిరేకల్

టీఎస్ పీఎస్సీ ప్రశ్న పత్రాల లీకేజీ పై నిరసనకు మండలం నుండి కాంగ్రెస్ నాయకులు శుక్రవారం జిల్లా కేంద్రంలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో జరిగే నిరసన కార్యక్రమానికి విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు భారీగా తరలి వెళ్లారు. ఓ నిరుద్యోగ యువత మేలుకో అంటూ పెద్ద ఎత్తున నాగార్జున సాగర్ హైదరాబాద్ ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు పబ్బు యాదగిరిగౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పుచ్చకాయల రమణారెడ్డి, ఎంపీటీసీ ముత్యాల్ రెడ్డి, యూత్ అధ్యక్షులు కిలారి మురళి కృష్ణ యాదవ్, కర్నాటి పద్మారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పన్‌రెడ్డి రామన్న, తదితరులు పాల్గొన్నారు.


కొండామల్లెపల్లి

కొండామల్లెపల్లి: నల్గొండ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన నిరుద్యోగ నిరసన ర్యాలీకి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి మండల కేంద్రం నుండి తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి ,జాల నరసింహారెడ్డి, సిరాజ్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, ముక్క మాల వెంకటయ్య, లచ్చిరాం నాయక్, కిన్నెర హరికృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.


చింతపలి

నకిరేకల్ :నల్లగొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీలో జరిగే నిరుద్యోగ నిరసన ర్యాలీకి టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాక కార్యదర్శి దైద రవీందర్ ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రవీందర్ జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. తరలి వెళ్లిన వారిలో కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు ఉన్నారు.

చింతపల్లి : చింతపల్లి మండల కేంద్రం నుండి తదితర గ్రామాల నుండి భారీగా కాంగ్రెస్ కార్యకర్తలు శుక్రవారం నిరుద్యోగ నిరసన ర్యాలీకి తల్లి వెళ్లారు. ఈ సందర్భంగా కేతావత్ భిల్యా నాయక్ మాట్లాడారు.

సాయిబాబా మందిర వార్షికోత్సవ వేడుకల ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పట్టణంలోని శిరిడి సాయిబాబా మందిర 16వ వార్షికోత్సవ, జ్ఞాన సరస్వతి దేవి అష్టమ వార్షికోత్సవ నిర్వహణకు షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈనెల 29న ఉదయం కాకడ హారతి, సాయినాధునికి అభిషేకం, అలంకరణ, అష్టోత్తర శతనామావళి, గోపూజ, కార్యక్రమం సౌందర్యలహరి, పారాయణం, పసుపు కొమ్ముల మహాలక్ష్మి ఆరాధన, మహా నైవేద్యం, ముప్పై నా సాయినాధునికి భక్తులచే మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు, భక్తులచే కనకాభిషేకం నిజపాద దర్శనం, మహా అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఈ కార్యక్రమాలకు గీత జ్ఞాన గానామృతం ఎల్.వి గంగాధర శాస్త్రి, జ్యోతిష్య దైవజ్ఞ రత్న దివ్యశ్రీ రమణ చక్రవర్తుల హాజరవుతున్నట్లు ట్రస్ట్ చైర్మన్ కాసం లింగయ్య తెలిపారు. వార్షికోత్సవ వేడుకల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

సర్పంచ్ ధనలక్ష్మికి మహిళా ఎక్సలెన్స్ అవార్డు

నవతెలంగాణ-దేవరకొండ

శ్రీ రామానుజ సహస్రాబ్ది జయంతి వేడుకల్లో భాగంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్‌లోని రామానుజ ఆశ్రమంలో నల్లగొండ జిల్లా దేవరకొండ మండలం తాటికోల్ సర్పంచ్ జూలూరి ధనలక్ష్మి శుక్రవారం మహిళా ఏక్షలెన్సీ అవార్డును శ్రీరామానుజన్ చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా అందుకున్నారు. యువ మహిళా సర్పంచిగా గ్రామంలో ధనలక్ష్మి చేపడుతున్న సేవ కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డు అందజేస్తున్నట్లు ఈ సందర్భంగా చిన్నజీయర్ స్వామి తెలిపారు. అనంతరం సర్పంచ్ ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన ఈ అవార్డు తనకు అందజేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సేవా కార్యక్రమాలంటే తనకు చాలా ఇష్టమని అందుకే ఈ సేవా మార్గాన్ని ఎంచుకున్నట్లు తెలిపారు. ముందు ముందు మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడుతానని చెప్పారు.

చిట్యాలలో రేవంత్‌రెడ్డికి ఘన స్వాగతం

క్రేన్ సహాయంతో గజమాలతో సత్కారం

నవతెలంగాణ-చిట్యాలటౌన్



నిరుద్యోగ నిరసన ర్యాలీలో పాల్గొనడానికి నల్లగొండ వెళుతున్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి శుక్రవారం చిట్యాలలో కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. క్రేన్ సహాయంతో భారీ గజమాలను ఆయనకు వేసి సత్కరించారు. చిట్యాలలో జూనియర్ కాలేజీ డిగ్రీ కాలేజీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ నిరాహార దీక్ష చేస్తున్న యూత్ కాంగ్రెస్ నేతలను కలిసి సంఘీభావం తెలుపవలసి ఉంది. ఐతే అభిమానుల తాకిడి పెరిగి ఆయన ఒక్క అడుగు కూడా ముందుకు వేసే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో ఆయన తిరిగి తన వాహనం ఎక్కి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఆయన రాకతో జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. చిట్యాల కూడలిలో పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యామ్నాయం

- రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్‌లు సెల్ కాన్ఫరెన్స్‌లు
- ఎంపీడీవో, మొదలుకొని జూనియర్ అసిస్టెంట్ వరకు పంచాయితీ కార్యదర్శి బాధ్యత నిర్వహించాలి
- గ్రామాల వారిగా పంచాయతీలకు ప్రత్యామ్నాయ అధికారులు సిద్ధం



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ప్రొబిషన్ నాలుగు సంవత్సరాల కాలాన్ని పూర్తి చేసుకొని తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు వెళ్లడంతో గ్రామాల్లో కనీస వసతులు మెరుగుపరచడం ఇబ్బందులు ఎదురవుతాయని ఉద్దేశంతో జూనియర్ పంచాయితీ కార్యదర్శుల బాధ్యతలను ప్రస్తుతం పనిచేస్తున్న సీనియర్ పంచాయతీ కార్యదర్శులకు 8 గ్రామ పంచాయతీలు మించ కుండా అదనంగా బాధ్యతలు ఇస్తున్నారు. అదేవిధంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారిని మొదలుకొని 010 పద్దు కింద వేతనాలు తీసుకుంటున్న పంచాయతీరాజ్ సిబ్బందికి ఆయా గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శిగా అదనపు బాధ్యత నిర్వహించే విధంగా జాబితాను సిద్ధం చేయాలని శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్లు మండల పరిషత్ అధికారులకు సెల్ కాన్ఫరెన్స్ ద్వారా మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో మొత్తం 234 గ్రామపంచాయతీలు ఉండగా 651 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులు విధులు నిర్వహిస్తున్నరు. వీరి స్థానంలో వెంటనే ప్రత్యామయ జాబితా సిద్ధం చేసి జిల్లా పంచాయతీ అధికారికి సమర్పించాలని ఆదేశించారు.

ప్రత్యామ్నయం ఇలా..

జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మెలోకి వెళ్లడంతో వారి స్థానంలో మండల కేంద్రంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శి విధులు నిర్వహిస్తుంటే వారి స్థానాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి అదనపు బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుంది. మండల పరిషత్ పంచాయతీ విస్తరణ అధికారి ఆయా మండలాల్లో ఉన్న మేజర్ గ్రామ పంచాయతీలకు బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు. సీనియర్ పంచాయతీ కార్యదర్శులకు అదనంగా 8 గ్రామ పంచాయతీల మించకుండా బాధ్యతలు ఇవ్వాలని సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్లకు, కంప్యూటర్ ఆపరేటర్లకు, రికార్డ్ అసిస్టెంట్లకు రెండు నుంచి మూడు గ్రామ పంచాయతీలు పంచాయతీ కార్యదర్శులుగా నిర్వహించేందుకు అదనంగా బాధ్యతలు ఇవ్వాలని ఆదేశించారు. ఉపాధి హామీ చట్టంలో పనిచేసే అసిస్టెంట్ ప్రోగ్రాం అధికారులకు, ఈసీ ఇంజనీర్లకు సైతం అదనంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శి విధులు అప్పజెప్పాలని ఆదేశాలు జారీ చేశారు.

గ్రామాల వారిగా పంచాయతీలకు ప్రత్యామ్నాయ అధికారులు సిద్ధం

జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఒకటి రెండు రోజుల్లో సమ్మెను విరమించి విధుల్లో చేరకపోతే పూర్తిస్థాయిలో వారి స్థానంలో విధులు నిర్వహించే విధంగా మండల స్థాయిలో ఉన్న పంచాయతీరాజ్ విభాగంలో పనిచేస్తున్న అధికారులతో శుక్రవారం సాయంత్రం జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా నిర్వహిస్తున్న పంచాయతీలకు ప్రత్యామ్నాయ అధికారులుగా జాబితాలను సిద్ధం చేసి జిల్లా కలెక్టర్లకు ఆయా మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు అందజేశారు.

పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

నవతెలంగాణ-నాంపల్లి



ఆంధ్ర తెలంగాణ విభజన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రాజెక్టులకు జాతీయ హోదా కల్పిస్తామన్న హామీలో భాగంగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కల్పించి తక్షణమే పూర్తి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా సమగ్ర అభివృద్ధికై పెండింగ్ ప్రాజెక్టుల సాధనకై సాగుతున్న సిపిఐ పాదయాత్ర శుక్రవారం 9వ రోజు నాంపల్లి మండలంలోని పసునూరు, దేవత్‌పల్లి, బండ తిమ్మాపురం, సుంకిశాల, ముష్టిపల్లి మీదుగా నాంపల్లి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా నెల్లికంటి సత్యం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కోసం పర్యావరణ డిపిఆర్ అనుమతుల కోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపితే రాజకీయ కక్ష సాధింపుతో వెనక్కి పంపడం ఏమిటి అని ప్రశ్నించారు. కృష్ణా నదిలో తెలంగాణకు దక్కాల్సిన నీటి వాటా 4 11 టీఎంసీల నీటిని వెంటనే కేటాయించి ఎస్ఎల్బీసీ డిండి ఎత్తిపోతల, చర్లగూడెం రిజర్వాయర్ల పనులను త్వరితగతిన పూర్తి చేసి దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను వెంటనే నేరవేర్చాలన్నారు. పాదయాత్రకు గ్రామాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పూల మాలలతో స్వాగతం పలికి ఊరేగింపులతో ఉత్సాహంగా ముందుకు యాత్రను సాగనంపారు. యాత్రలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ అంజయ్య చారి, కే శ్రీనివాస్, బచ్చనగోని గాలయ్య, బొలుగూరి నరసింహ, టి వెంకటేశ్వర్లు, దుబ్బాక భాస్కర్, సుదనబోయిన రమేష్, బరిగెల వెంకటేష్, పాండు యాదయ్య, ఊరు పక్క వెంకటయ్య, రాజు, జనం పాట జగన్, సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ

నవతెలంగాణ-నాంపల్లి



మండలంలోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన చెందిన వట్టికోటి నగేష్, రమ్య, కుమారుడు శివశంకర్ పుట్టినరోజు వేడుకల్లో బీజేపీ జిల్లా నాయకుడు నాంపల్లి మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వట్టికోటి యాదయ్య, సైదులు, డీలర్ సత్యనారాయణ, శ్రీశైలం, అంజి, సత్తి, కడారి వెంకటయ్య, కృష్ణయ్య, చిన్న దుర్గయ్య, కోరే పరమేష్, మాజీ సర్పంచ్ హనుమంత చారి తదితరులు పాల్గొన్నారు.



ఆపదలో ఉన్న చిట్టి గుండెకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-నిడమానూరు

చిట్టి గుండెకు ఆపదొచ్చిందని తెలుసుకొని తనవంతుగా ఆర్థిక సహాయాన్ని మండల పరిధిలోని ముకుందాపురం గ్రామానికి చెందిన పటాన్చెరు సీఐ నూకల వేణుగోపాల్ రెడ్డి అందించారు. నల్గొండ జిల్లా త్రిపురారం మండలం కోమటి గూడెం గ్రామనికి చెందిన ఆలంపల్లి శంకర్ ప్రస్తుతం హాలియాలో నివాసం ఉంటుండగా అయన కొడుకు గణేష్ ఒక సంవత్సరం వయస్సు గల బాలునికి నిమ్స్ హాస్పిటల్లో గుండె ఆపరేషన్ జరిగింది. ప్రస్తుతం నిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. ఇప్పటికే స్థోమతకు మించి వాళ్ళు డబ్బులు ఖర్చు చేశారు. ఇకపై కనీసం మందుగోలీలకోసం కూడా డబ్బులు లేని పరిస్థితి వారిది. వాళ్ళ పరిస్థితిపై స్నేహితుల ద్వారా సమాచారం అందుకున్న నూకల వేణు గోపాల్‌రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్ సందర్శించి తల్లి తండ్రులను పరామర్శించి రూ.50 వేలను ఆర్థిక సాయం అందించారు. వారి వెంట సయ్యద్ జాన్ ఉన్నారు. వన్ ఛాలెంజ్ సంస్థ ద్వారా ఈ ఆర్థిక సహాయాన్ని అందించారు.



యువత స్వశక్తితో ఎదగాలి

నవతెలంగాణ-చింతపల్లి

యువత స్వశక్తితో ఎదగాలని కుర్మేడు సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, ఎంపీటీసీ కుంభం శ్వేతా శ్రీశైలంగౌడ్, బీజేపీ దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు, గాదరి జంగయ్య అన్నారు. శుక్రవారం చింతపల్లి మండలంలోని కురుమేడు గేటు పైన ఉన్న మెట్టు మహంకాళి అమ్మవారి దగ్గర ఫ్రెండ్స్ దాబాను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడారు. ప్రతి ఒక్కరూ నిరుద్యోగ ఉండకుండా స్వశక్తితో ఎదగాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాది రమేష్, కుంభం శ్రీశైలం గౌడ్, రాటకొండ నరేంద్ర ప్రసాద్, తేరేటిపల్లి శేఖర్, కానుగుల ఆనంద్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చిక్కండ పెద్దిరాజు, కురుమేటి రామకృష్ణ, వికలాంగుల జిల్లా చైర్మన్ జల్లా జిల్లా నరసింహ గౌడ్, పులికంటి యాదగిరి, జై భీమ్ అధ్యక్షుడు జంతిక నరసింహ, గోరేటి మహేష్, తదితరులు పాల్గొన్నారు.